

3లో

ప్రమాదవశాత్తు కుంటలో పడి ఇద్దరు హాస్టల్ విద్యార్థుల దుర్మరణం

ఈత సరదానే ప్రాణం తీసిందా ?



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 04, ఆగస్టు 2026 16 పేజీలు

యువతకు ఉపాధి అభివృద్ధికి పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం



2లో

ఉద్యోగమే లక్ష్యంగా యువత సిద్ధం కావాలి

బొక్కలవాగు అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలి : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా శివకిరణ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మన ఊరు-మన కోచింగ్ సెంటర్‌ఖి ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు. మంథని క్యాంపు కార్యాలయంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పరిశ్రమల అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు.

2లో



2లో

మరమగ్గానికే సవాల్ విసిరిన చేనేత మగ్గం..!

170 నిమిషాల్లో అగ్గిపెట్టెలో పట్టే చీర..

సిరిసిల్ల నేతన్న వినూత్న విన్యాసం

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త: జాతీయ చేనేత దినోత్సవానికి ముందే రాజన్న సిరిసిల్ల జిల్లా మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే!

తీవ్ర పోటీని తట్టుకుని వేలంలో విజయం

180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు సొంతం

25 ఏళ్ల ఉత్పత్తికి భరోసా.. 2 వేల మందికి ఉపాధి

తెలంగాణకు వేల కోట్ల ఆదాయం.. కార్మికుల్లో హర్షం

గోదావరిఖని ,ప్రభాతవార్త: మణుగూరు పీకేఓసీ-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకుంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం సాయంత్రం అధికారికంగా వేలం ఫలితాలను ప్రకటించారు. పలువురు సంస్థలు పోటీలో నిలిచినా, తుది దశలో సింగరేణి విజయకేతనం ఎగురవేయడంతో సంస్థ భవిష్యత్తుకు కీలకమైన మరో బొగ్గు గని లభించినట్లైంది.



యువతకు ఉపాధి అభివృద్ధికి పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

అనంతరం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమం ఖిప్రాజెక్ట్ షైన్ఖి కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఉద్యోగం సాధించే వరకు అండగా ఉంటుందిఖిమన ఊరు-మన కోచింగ్ సెంటర్ఖి ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత పూర్తిగా వినియోగించుకోవాలని, రాబోయే మూడు నెలలు జీవితాన్ని మార్చే కాలంగా భావించి స్పష్టమైన లక్ష్యంతో సిద్ధం కావాలని సూచించారు. కోచింగ్ సెంటర్‌లో అత్యుత్తమ శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, వసతి, భోజన సౌకర్యాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 గంటలు క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం వరకు తన బాధ్యత అని, ఉద్యోగం సాధించడం మాత్రం వారి సంకల్పం, కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తాను దారి చూపగలనని, కానీ విజయాన్ని అందుకునేది వారి కృషి ద్వారానేనని అన్నారు. వచ్చే మూడు నెలలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మంచి ఆలోచనలతో, క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధిస్తే వారి కుటుంబాల్లో ఆనందం నింపినట్లవుతుందని, అదే తనకు నిజమైన సంతృప్తి అని తెలిపారు.

పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి సహకారం..

మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు...

బొక్కలవాగు అభివృద్ధితో నీటి సంరక్షణ ప్రజలకు మెరుగైన వాతావరణం..

హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ తమ సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ఖి కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొక్కలవాగు వద్ద గార్డెనింగ్, ఓపెన్ జిమ్ అప్‌గ్రేడేషన్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల కోసం పార్కు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా బొక్కలవాగులో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు డీసిల్టింగ్ పనులు కూడా చేపడుతున్నామని చెప్పారు. బొక్కలవాగు బండ్ అభివృద్ధి పనులకు గతంలో 201112లో అనుమతులు లభించాయని, ప్రస్తుతం వాటిని ఆధునికీకరిస్తు న్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులను సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టాలని హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థను కోరగా, సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి రూ.2 కోట్ల నిధులు అందించారని మంత్రి పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సంరక్షణ మెరుగుపడటంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేస్తే సమాజానికి మరింత మేలు చేయగల మని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన హిందుస్థాన్ కోకాకోలా బెవరేజ ెస్ సంస్థను అభినందించారు. తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని పరిశ్రమలు కూడా ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. బొక్కలవాగు సుందరీకరణ, గార్డెనింగ్, డీసిల్టింగ్, వాకింగ్ ట్రాక్, జిమ్, చిన్నారుల పార్కు తదితర అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు...

ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి చర్యలు..

అనంతరం మంథని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నిర్వహించిన నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని ప్రభుత్వ వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన..

పర్యటనలో భాగంగా రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మంథని అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

మంత్రి మాట్లాడుతూ మంథని పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు మౌలిక వసతుల పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో చేపడుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో సురేష్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,తహసిల్దార్ ఆరిఫ్ ఉద్దీన్ ,ప్రజాప్రతినిధులు, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే!

తీవ్ర పోటీని తట్టుకుని వేలంలో విజయం
180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు సొంతం
25 ఏళ్ల ఉత్పత్తికి భరోసా.. 2 వేల మందికి ఉపాధి
తెలంగాణకు వేల కోట్ల ఆదాయం.. కార్మికుల్లో హర్షం

గోదావరిఖని ,ప్రభాతవార్త: మణుగూరు పీకేఓసీ-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకుంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం సాయంత్రం అధికారికంగా వేలం ఫలితాలను ప్రకటించారు. పలువురు సంస్థలు పోటీలో నిలిచినా, తుది దశలో సింగరేణి విజయకేతనం ఎగురవేయడంతో సంస్థ భవిష్యత్తుకు కీలకమైన మరో బొగ్గు గని లభించినట్లైంది. ఇటీవల తెలంగాణ జెన్‌కో కూడా ఈ బ్లాక్‌పై ఆసక్తి కనబరచడంతో ఏర్పడిన ఉత్కంఠకు తెరపడింది. చివరకు బ్లాక్ సింగరేణికే దక్కడంతో సంస్థ ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మణుగూరు ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా లభించిన ఈ డీప్ సైడ్ బ్లాక్‌లో సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిల్వలతో సింగరేణికి దీర్ఘకాలిక ఉత్పత్తికి బలమైన ఆధారం లభించనుంది. సంవత్సరానికి సుమారు 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థంతో ఈ గని రూపుదిద్దుకో నుంది. దీంతో రాబోయే 25 సంవత్సరాల పాటు నిరంతరాయంగా బొగ్గు ఉత్పత్తి కొనసాగించే అవకాశం ఏర్పడింది. ఈ బ్లాక్‌లో లభించే బొగ్గు జి-8 గ్రేడ్ నాణ్యతకు చెందినది కావడంతో విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగాలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఈ గని అభివృద్ధితో ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరగనున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి దాదాపు 2 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. గని అభివృద్ధి, మైనింగ్ కార్యకలాపాలు, రవాణా, యంత్రాల నిర్వహణ, అనుబంధ సేవల ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు .ఆర్థికప రంగా కూడా ఈ ప్రాజెక్టు సింగరేణికి ఎంతో కీలకంగా మారనుంది. గని జీవితకాలంలో రూ.43 వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రాయల్టీలు, పన్నులు, ఇతర చెల్లింపుల రూపంలో తెలంగాణ ప్రభుత్వానికి కూడా భారీగా ఆదాయం లభించనుంది. దీంతో రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం చేరడంతో పాటు స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఊతం లభించే అవకాశముంది.ఇటీవల ఈ బొగ్గు బ్లాక్ వేలం నేపథ్యంలో కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. సింగరేణి కాకుండా ఇతర ప్రభుత్వ సంస్థలకు లేదా ఇతర సంస్థలకు ఈ బ్లాక్ దక్కితే సంస్థ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన తుది ఫలితాల్లో సింగరేణికే బ్లాక్ కేటాయించడంతో కార్మికుల్లో ఆనందం నెలకొంది. ఇది సంస్థ బొగ్గు నిల్వలను పెంచడంతో పాటు భవిష్యత్ ఉత్పత్తికి భరోసా కల్పించే నిర్ణయంగా కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.సింగరేణి ఇప్పటికే దేశంలో ప్రభుత్వ రంగంలోని ప్రముఖ బొగ్గు ఉత్పత్తి సంస్థగా కొనసాగుతోంది. కొత్త డీప్ సైడ్ బ్లాక్‌తో సంస్థ బొగ్గు ఉత్పత్తి సామర్థం మరింత పెరగనుంది. విద్యుత్ రంగానికి అవసరమైన నాణ్యమైన బొగ్గు సరఫరా, సంస్థ ఆర్థిక బలోపేతం, స్థానిక ఉపాధి కల్పన, తెలంగాణకు ఆదాయ వృద్ధి వంటి అనేక ప్రయోజనాలను ఈ ప్రాజెక్టు అందించనుందని అధికారులు పేర్కొంటున్నారు. మణుగూరు ప్రాంత అభివృద్ధికి ఈ బ్లాక్ మరో మైలురాయిగా నిలవనుందని భావిస్తున్నారు.



మరమగ్గానికే సవాల్ విసిరిన
చేనేత మగ్గం..!

170 నిమిషాల్లో అగ్గిపెట్టెలో పట్టే చీర..
సిరిసిల్ల నేతన్న వినూత్న విన్యాసం

సిరిసిల్ల అర్జున్, ప్రభాతవార్త: జాతీయ చేనేత దినోత్సవానికి ముందే రాజన్న సిరిసిల్ల జిల్లా మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మరమగ్గం వేగానికే సవాల్ విసురుతూ.. సంప్రదాయ చేనేత మగ్గంపై కేవలం 170 నిమిషాల్లో పూర్తి చీరను నేసి సిరిసిల్లకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అంతేకాదు, ఆ చీరను ప్రత్యేక పద్ధతిలో మడిచి సాధారణ అగ్గిపెట్టెలో ఇమిడేలా రూపొందించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. సాధారణంగా చేనేత మగ్గంపై ఒక చీర నేయడానికి దాదాపు ఒక రోజు సమయం పడుతుంది. అయితే అదే సంప్రదాయ మగ్గంపై నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, కేవలం రెండు గంటల 50 నిమిషాల్లో చీరను పూర్తి చేయడం చేనేత రంగంలో అరుదైన ఘట్టంగా నిలిచింది. ఈ ప్రదర్శనతో చేనేత మగ్గం పనితీరుపై ఉన్న అభిప్రాయాలకు కొత్త నిర్వచనం లభించిందని రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అగ్గిపెట్టెలో ఇమిడిన అద్భుతం

హరిప్రసాద్ నేసిన చీర 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు, 175 గ్రాముల బరువు కలిగి ఉంది. ప్రత్యేక మడతలతో ఈ చీరను సాధారణ అగ్గిపెట్టెలో ఇమిడేలా రూపొందించడం విశేషం. ఈ వినూత్న ప్రదర్శనను తిలకించిన ప్రజాప్రతినిధులు, చేనేత కళాకారులు, సందర్శకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనం

ఈ చీర తయారీలో సుమారు 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్ప్ పోగులు వినియోగించారు. సంప్రదాయ చేనేత మగ్గంపైనే ఇంత వేగంగా, అత్యుత్తమ నాణ్యతతో చీరను నేయడం వెనుక హరిప్రసాద్ అనుభవం, కృషి, చేనేతపై ఉన్న మక్కువ ప్రతిఫలించిందని సహచర కళాకారులు పేర్కొన్నారు.

సిరిసిల్ల చేనేతకు మరో గౌరవం

చేనేత రంగానికి చిరునామాగా నిలిచిన సిరిసిల్ల ప్రతిష్ఠను ఈ వినూత్న ప్రదర్శన మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు. మరమగ్గాల తో పోటీపడే స్థాయిలో సంప్రదాయ చేనేత మగ్గం సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఈ ఘనతకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ చోటు దక్కేలా చర్యలు తీసుకోవాలని చేనేత వర్గాలు కోరుతున్నాయి.

చేనేతకు కొత్త ఉత్సాహం

ఆధునిక యాంత్రిక యుగంలో సంప్రదాయ చేనేత కళ మరుగున పడుతోందన్న భావనకు హరిప్రసాద్ వినూత్న ప్రదర్శన సమాధానంగా నిలిచింది. చేనేత మగ్గం కూడా వేగం, నాణ్యతలో అద్భుతాలు సృష్టించగలదని నిరూపిస్తూ సిరిసిల్ల నేతన్న సాధించిన ఈ ఘనత జాతీయ చేనేత దినోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. చేనేత కార్మికుల్లో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపడమే కాకుండా, సిరిసిల్ల చేనేతకు దేశ విదేశాల్లో మరింత గుర్తింపు తీసుకొచ్చే ఘట్టంగా ఈ ప్రదర్శన నిలుస్తుందని చేనేత రంగ ప్రముఖులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



వెల్ది హరిప్రసాద్ మాట్లాడుతూ... సిరిసిల్ల చేనేత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే సంకల్పంతో ఈ వినూత్న ప్రదర్శన చేపట్టాను. మరమగ్గంతోనే వేగంగా ఉత్పత్తి సాధ్యమనే భావనను మార్చి, సంప్రదాయ చేనేత మగ్గంపైనా నైపుణ్యం ఉంటే అత్యద్భుత ఫలితాలు సాధించవచ్చని నిరూపించాలను కున్నాను. కేవలం 170 నిమిషాల్లో చీరను నేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. అగ్గిపెట్టెలో పట్టే చీరను రూపొందించడం ద్వారా సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయాలనేది నా లక్ష్యం. ఈ ప్రదర్శనకు లభించిన ఆదరణ నాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. భవిష్యత్తులో సిరిసిల్ల చేనేతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా మరిన్ని వినూత్న ప్రదర్శనలు నిర్వహిస్తాను. చేనేతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. యువత కూడా ఈ రంగం వైపు ఆసక్తి చూపాలని కోరుకుంటున్నాను.

మల్యాలలో విషాదం

-కుంటలో పడి ఇద్దరు హాస్టల్ విద్యార్థుల దుర్మరణం

-ఈత సరదానే ప్రాణం తీసిందా ?

మల్యాల/ ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు సోమవారం నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన కలకలం రేపింది, హాస్టల్ కు చెందిన 4 వ తరగతి విద్యార్థి జగన్నాథ సుశాంత్ (10) 5 వ తరగతి విద్యార్థి వనం విష్ణు (11) లు సోమవారం ఉదయం హాస్టల్ నుండి పక్కనే గల ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు, పాఠశాల సమయం ముగిసిన అనంతరం తిరిగి వీరిద్దరూ హాస్టల్ కు రాలేదని తెలిసింది, కాగా హాస్టల్ కు సమీపంలో గల కొత్త కుంట ఒడ్డుపై ఇద్దరి విద్యార్థుల దుస్తులు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు, కొచ్చెరువు సమీపంలోనే ఉన్న ఈ కుంటలో ఇటీవల వర్షాలకు అధికంగా నీరు చేరింది, అయితే విద్యార్థులు సరదాగా ఈత స్నానాలకు వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో జారీ పడ్డట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, కుంటలో భారీ స్థాయిలో నీరు చేరడం వల్ల విద్యార్థులు మృతి చెందినట్లు భావిస్తున్నారు, కుంటలో గల్లంతైన విద్యార్థుల మృతదేహాలను పోలీసులు జాలర్లను రప్పించి బయటకు తీశారు, సంఘటన స్థలానికి జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి మల్యాల సిఐ రాజ్కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సందీప్ వెళ్లి సంఘటనపై దర్యాప్తు చేపట్టారు, మృతి చెందిన విద్యార్థులను పోస్టుమార్టంకై జగిత్యాల ఆసుపత్రికి తరలించారు, ఇదిలా ఉండగా, విద్యార్థులు మృతికి గల కారణాలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, హాస్టల్ నుండి ఉదయం బయలుదేరిన విద్యార్థులు పాఠశాల మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది, కుంట లో ఈతకు వెళ్లినారా, టాయిలెట్ కై వెళ్లిన సందర్భంలో ప్రమాదవశాత్తు జారి మృతి చెందారాన్న కోణంపై పోలీసులు విచారణ సాగిస్తున్నారు.

-చొప్పదండి ఎమ్మెల్యే ఆరా

కాగా ఇద్దరు విద్యార్థులు నీటి కుంటలో మునిగి మృతి చెందిన సంఘటన తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సంఘటనపై ఆరా తీశారు, ఈ సందర్భంగా ఆయన సంఘటన కు గల కారణాలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ ను ఫోన్లో కోరారు,

శాంతినగర్‌లో ఆధ్యాత్మిక ఉత్సాహం... అలరించిన బోనాలు

పోతరాజు, అమ్మవారి వేషధారణలలో మెరిసిన గీతాంజలి విద్యార్థులు

డప్పు చప్పుళ్ల నడుమ శాంతినగర్ హనుమాన్ ఆలయానికి ర్యాలీ



పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు బోనాల వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న గీతాంజలి హైస్కూల్‌లో బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన మహంకాళి అమ్మవారికి కృతజ్ఞతాభావంతో పాటు ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని కోరుతూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో బోనం తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. వేడుకల్లో విద్యార్థులు మహంకాళి అమ్మవారి, పోతరాజు వేషధారణలో అలరించి అందరి ప్రశంసలు పొందారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ రేపాల రజిత, అకాడమిక్ డైరెక్టర్ రేపాల రోహిత్ సతీమణి రేపాల వర్షా, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు కలిసి డప్పు చప్పుళ్ల నడుమ పాఠశాల నుండి స్థానిక శాంతినగర్ హనుమాన్ దేవాలయం వరకు బోనాల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో మన పండుగలు, సంస్కృతి, ఆచారాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు.

పర్యావరణ రక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు మేలు

-పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం ఎంతో మేలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ బజాజ్ షోరూంలో నూతనంగా ఏర్పాటు చేసిన బజాజ్ ఎలక్ట్రికల్ చేతక్ స్కూటీని ఏసీపీ గజ్జి కృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పు స్వరూప రాజు, పూదరి మహేందర్, అనూష, గుజ్జుల కుమార్, కొమ్ము సుధాకర్, మోలుగురి కమల్, రంగాపూర్ సర్పంచ్ గంట రమేష్, నాయకులు ప్రదీప్, ఆడెపు వెంకటేశం, షోరూం యజమాని సందనవేన రాజేందర్ పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలసభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఉచిత విద్య, నిర్బంధ విద్య పొందే హక్కు,మానసిక,శారీరక వికాసానికి అవసరమైన క్రీడలు,వినోదం,సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న హక్కు,పిల్లలను పనికి పంపకుండా,బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

కొడిమ్యాలలో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు



కొడిమ్యాల, ప్రభాతవార్త: మండలంలో నిషేధిత మత్తు పదార్థాలు, గంజాయి వంటి నార్కోటిక్ పదార్థాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ సహకారంతో మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లోని అనుమానాస్పద ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలను డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. గంజాయి లేదా ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కొడిమ్యాల ఎస్ఐ ఎ. నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

నాగేపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

ఏడుగురు అరెస్ట్.. రూ.35,200 నగదు,

ఏడు మొబైల్ ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం

రామగిరి ప్రభాతవార్త



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి నాగేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై రామగిరి ఎస్ ఐ తాడవేణి శ్రీనివాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపుదాడి నిర్వహించి ఏడుగురు జూదరులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.35,200 నగదు, 52 పేకముక్కలు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. నాగేపల్లి గ్రామంలోని ఓ నివాస గృహంలో నగదును పందెంగా పెట్టుకుని పేకాట నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో రామగిరి పోలీసులు ఆదివారం రాత్రి ఆకస్మికంగా దాడి నిర్వహించారు. దాడి సమయంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న నగదు, పేకముక్కలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరనున్నట్లు రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పేకాట, జూదం, మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ మద్యం తయారీ, గుట్కా అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తమ పరిసర ప్రాంతాల్లో ఇటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదాడయల్100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పరిష్కారం అందించాలి

పారదర్శక, నిష్పక్షపాత సేవలే లక్ష్యం

కమిషనరేట్‌లో వినతులు స్వీకరించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:ప్రజల సమస్యలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత పరిష్కారం అందించడమే పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు తగిన న్యాయం చేయడం పోలీసు శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని కమిషనర్ కోరారు. ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు రామగుండం పోలీసు శాఖ ఎల్లవేళలా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.



సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజావాణిలో కలెక్టరు కు ఎమ్మెల్యే వినతి

కోరుట్ల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ కలిసి సమస్యల పై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని గడి బురుజు భూమికి విధించిన వెకెంట్ ల్యాండ్ ట్యాక్స్ ను తక్షణమే రద్దు చేయాలని, గడి బురుజు భూమి కోరుట్ల పట్టణా నికి చారిత్రక, ప్రజా ప్రాధాన్యం కలిగిన ఆస్తి అని, దానిని ప్రజా ప్రయోజనాల కోసం పరిరక్షి ంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. గడి బురుజు భూమిపై విధించిన వీఎల్‌టిని వెంటనే రద్దు చేసి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి, ప్రజాభిప్రాయానికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు..విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మరో వినతిపత్రం సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం తో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యాసంస్థలు ఫీజుల చెల్లింపుపై ఒత్తిడి తెస్తూ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల విద్యా భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

అమ్మవారు నడయాడిన క్షేత్రం కంచి : బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :



సాక్షాత్తు పార్వతీదేవి స్వయంగా నడయాడిన ప్రాంతం కంచి పుణ్యక్షేత్రమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం 3వ రోజు కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వరశర్మ ప్రవచనం చేస్తూ పార్వతీదేవి కంచి క్షేత్రానికి వచ్చి ఖితపో కామాక్షి ఖిగా కొద్ది రోజులు తపస్సు చేస్తూ కంచిలో నివసించిందన్నారు. అమ్మవారు స్వయంగా మృత్తిక లింగాన్ని తయారుచేసి పూజించిందని, ఆ లింగమే ఇప్పుడున్న ఏకాంబరేశ్వరుడన్నారు. పంచభూత లింగాల్లో ఒకటైన పృథ్వీతత్త్వ లింగమే కంచిలోని ఏకాంబరేశ్వరుడని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు కాసనగొట్టు శ్రీనివాస్, కోరుట్ల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాలెపు కార్తీక్ భరద్వాజశర్మ దంపతులు గురు వందనం చేశారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, నిర్వాహకులు రాచమడుగు శ్రీనివాసరావు,ఎనుగందుల రాజేంద్రప్రసాద్, నీలి కాశినాథం, మేడి లక్షీ ్మకాంతం గుప్తా, చౌదరి సూర్యకాంత్, ఎల్మి బుచ్చన్న, సుందర వరదరాజన్, గొడ్డుబర్ల చంద్రశేఖర్, కోటగిరి లక్షీ ్మనారాయణ, బచ్చు శ్రీనివాస్, మంచాల రాజలింగం, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాల, ఎస్.ఆర్.ఎస్.పి.క్యాంప్ (గడి), కల్లూరు రోడ్, కోరుట్లలో వాసవి క్లబ్, కోరుట్ల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఫ్రెండ్‌షిప్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్నేహం యొక్క గొప్పతనం, పరస్పర గౌరవం, సహకారం, ఐక్యత, ప్రేమ, సేవాభావం వంటి మానవీయ విలువల గురించి వివరించారు. స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమం లో పాల్గొని స్నేహ సందేశాలను పంచుకుంటూ ఫ్రెండ్‌షిప్ డేను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఒజ్జల వెంకట రమణ ,కార్యదర్శి ముక్క శ్యాంసుందర్, కోశాధికారి జిల్లా రాజశేఖర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పూర్ణ చందర్, ఉపాధ్యాయులు ధనలక్షి ్మ,సుమలత,సరస్వతి, శ్రీనివాస్,రాజ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావంపై అవగాహన

భీమారం, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "తెలంగాణ జలసిరి – ప్రతి నీటి బొట్టు భవిష్యత్తుకు బలము" కార్యక్రమంలో భాగంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో సోమవారం అవగాహన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ అవసరం, ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, ఊటకుంటలు, వ్యవసాయ బావుల తవ్వకం వంటి అంశాలపై గ్రామస్థులకు అధికారులు వివరించారు. ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షి ంచాలని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్, ఏఈఓ సురేందర్ నాయక్, ఉప సర్పంచ్ తేలు రాజేందర్, కార్యదర్శి మహేష్, కారోబార్ సత్యం, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, మెడికల్ ఆఫీసర్లు, వార్డు సభ్యులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీసీల సమస్యలను పరిష్కరించాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతకు భరోసా ఇచ్చే విధంగా బీసీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్, రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



ఆర్టిస్టు శంకర్ కాన్వాస్ పై గీసిన సంత చిత్రం ప్రదర్శనకు ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :





హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్ట్ గ్యాలరీ లో వారపు సంత లో మనసుకి నచ్చిన అందమైన బతుకు చిత్రం అంశం పై కోరుట్ల చెందిన ఆర్టిస్టు ద్యావనపెల్లి శంకర్ కాన్వాస్ పై గీసిన "సంత" చిత్రం ప్రదర్శనకు ఎంపికయ్యింది.ఆదివారం సినీ సంగీత దర్శకుడు బోలె, జబర్దస్తు మణి,ఫైన్ ఆర్ట్స్ ప్రొఫెసర్ మల్లేశం చేతులమీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్నారు.పట్టణానికి చెందిన ఆర్టిస్టులు ఎక్కల దేవి శేఖర్, డాక్టరు భోగ శంకర్, న్యాయవాది చాప కిషోర్ లు ద్యావనపెల్లి శంకర్ ను సంత చిత్రం ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్రియేటివ్ హాట్స్ అకాడమీ నిర్వాహకులు అంజి ఆకొండి కాట్రేని కోన, 150 మంది ఆర్టిస్టులు హాజరయ్యారు. వీరిలో 50 మంది ఆర్ట్ చిత్రాలు ఎంపికయ్యాయి. అందులో ద్యావనపల్లి శంకర్ కాన్వాస్ పై గీసిన " సంత "ఆర్ట్ చిత్రం ఉంది.

మెట్ట పంటల సాగు పై రైతులకు అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని నాగులపెట్ లో గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యం లో ఎల్నినో ప్రభావం వర్షభావ పరిస్థితిలలో మెట్ట పంటల సాగు పై రైతు లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏఓ నాగమణి మాట్లాడుతూ ఎల్నిఓ ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు తక్కువ నీటితో సాగయ్యే మెట్ట పంటలను ప్రాధాన్యంగా సాగు చేయాలని సూచించారు. పెసలు,మినుములు,కందులు,సోయాబీన్,వేరుశనగ,జొన్న,పొద్దుతిరుగుడు, ఆయిలపామ్ వంటి పంటలు తక్కువ నీటితో మెరుగైన దిగుబడిని అందిస్తాయని,వీటి సాగుతో పెట్టుబడి భారం తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు.రైతులు వారి వ్యవసాయ భూమి లో నీటి కుంటలు నిర్మించాలని అలా చేయడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని,చీడపీడల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటే దిగుబడి మరింత మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి అవసరం
కలెక్టరేట్‌లో వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతీ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా బాధితులకు ఆమోదయోగ్యమైన న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నమోదైన ప్రధాన వినతుల వివరాలు ఇలా ఉన్నాయి. సుల్తానాబాద్ మండలం తొగ్రాయి గ్రామానికి చెందిన ఈదునేరు పద్మ తన భర్త మరణించిన తర్వాత తన ఇద్దరు కుమారులు, కోడలు తనకు అన్నం పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తన భూమిని దౌర్జన్యంగా దున్నుకుంటున్నారని తెలిపారు. తన సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సమగ్ర విచారణ జరిపి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఆర్డీవోకు రాస్తూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన పద్మ తన వ్యవసాయ భూమిలో కార్పొరేషన్ బోరింగ్ మంజూరైందని, తనకు ఎస్సీ కార్పొరేషన్ నుండి విద్యుత్ మోటార్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్, సదరు మహిళకు సోలార్ పంప్‌సెట్ ఏర్పాటు చేసేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని హార్టికల్చర్ అధికారికి రాస్తూ సూచనలు చేశారు. మంథని పట్టణానికి చెందిన ఆకుల సౌమ్య పదవ వార్డు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టును తనకు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ అర్జీని జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి అవకాశం మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, డిప్యూటీ ఇన్చార్జి తహసీల్దార్ ఈశ్వర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న గుడి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతుంది

సర్పంచ్ అలువాల శంకర్



చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున సర్పంచ్ అలువాల శంకర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో ముఖ్యంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 20 శాతం ప్రజల భాగస్వామ్యం, 80 శాతం బాలవికాస్ సంస్థ సహకారంతో గ్రామంలో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, గ్రామంలో ఉన్న 600కు పైగా పాడి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెటర్నరీ ఆసుపత్రి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. అలాగే ఉల్లంపల్లి గ్రామ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఇక ముందు భవిష్యత్తు లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయని, అనుమతి లేకుండా ఇతరులు కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామసభ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ఉల్లంపల్లి ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు కోల రజిత, కానవేని రజినీకాంత్ పంచాయితీ కార్యదర్శి జ్యోతి, వీఓ శ్రీలత, పద్మ, శారద, జమున, లక్ష్మణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేతల వెనుక కాంగ్రెస్ నేతల హస్తం

-తిలక్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆందోళన

గోదావరిఖని, ప్రభాత వార్త;



గోదావరిఖని తిలక్‌నగర్‌లో జరిగిన షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేతల వ్యవహారం రాజకీయంగా వేడెక్కింది. కూల్చివేతల వెనుక కాంగ్రెస్ నాయకుల పాత్ర ఉందని ఆరోపిస్తూ రామగుండం మున్సిపల్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు సోమవారం కూల్చివేత జరిగిన ప్రాంతంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడిన కార్పొరేటర్లు, తిలక్‌నగర్‌లో 16 గదులకు అనుమతి ఉండగా 24 గదులు నిర్మించడం, వాటి కేటాయింపుల్లో తలెత్తిన వివాదాలే కూల్చివేతలకు కారణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఫిర్యాదుల వల్ల కూల్చివేతలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. తాము చేసిన ఆరోపణలు అవాస్తవమైతే కూల్చివేతల ప్రాంతంలోని మైసమ్మ ఆలయం వద్ద ప్రమాణం చేయడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని బహిరంగ సవాల్ విసిరారు. అవసరమైతే ప్రజాకోర్టులోనే వాస్తవాలు తేల్చుకుందామని పేర్కొన్నారు. కూల్చివేతల అనంతరం కూడా బాధితుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.10 వేల చొప్పున వసూలు చేస్తున్నారంటూ స్థానిక కాంగ్రెస్ నాయకుడిపై ఆరోపణలు చేశారు. ఎల్బీనగర్‌లో నర్సింగ్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న గదుల విషయంలోనూ ఇదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారులను ముందుగా నిర్మాణాలు చేపట్టేలా చేసి, అనంతరం వాటినే కూల్చివేయడం అన్యాయమని మండిపడ్డారు. తిలక్‌నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌ను తిరిగి నిర్మించి బాధితులకు వెంటనే షాపులు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు కర్క పద్మజ శ్రీనివాస్, తోకల శ్యామణి రమేష్, ఆకారపు రేఖ మహేష్, తాళ్ల రాజయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రేపాక విద్యార్థుల ఎంపిక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రేపాక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు రాధారాణి సోమవారం తెలిపారు. బి మణికంఠ, టి వర్షిత, ఆర్ రాహుల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఇటీవలజిల్లా కేంద్రంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారని సూచించారు. ఈ నెల 7న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిక పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

ఫీజు రియంబర్స్మెంట్ జాప్యంపై విద్యార్థుల ధర్నా

గంభీరావుపేట, ప్రభాతవార్త :

చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని కోరుతూ విద్యార్థులు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించారు. విద్యార్థుల రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని పెంపొందించేలా
సచ్‌దేవా స్కూల్‌లో ఇన్వెస్టిచర్ వేడుక

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



ఎన్‌టీపీసీ జ్యోతినగర్‌లోని సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల)లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్‌టీపీసీ మానవ వనరుల విభాగం ఉప ప్రధాన మహాప్రబంధకులు శ్రీ ప్రవీణ్ కుమార్ చౌధరి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థి మంత్రివర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. విశిష్ట అతిథులుగా సీనియర్ మేనేజర్ శ్రీమతి స్నేహలత గుమ్మోంకర్, ఉప మేనేజర్ శ్రీ కె.వి.ఎం.కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 44 మంది సభ్యులతో కూడిన నూతన విద్యార్థి మంత్రివర్గం బాధ్యతలు స్వీకరించింది. ముఖ్య అతిథి ప్రవీణ్ కుమార్ చౌధరి మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుండి ఆదర్శంగా నడిపించే గుణమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతన మంత్రివర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని ఆదర్శ నాయకులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన విద్యార్థి నాయకులను అభినందించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ ఇన్వెస్టిచర్ వేడుక విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని మరింత పెంపొందించింది.

అంతర్జాతీయ సదస్సులో పూసాల తిరుపతికి విశిష్ట సత్కారం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శి పూసాల తిరుపతి జపాన్ ఇండస్ట్రియల్ లేబర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ప్రతిష్టాత్మక సదస్సు, శిక్షణ కార్యక్రమంలో ప్రశంసా పత్రం అందుకుని అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జపాన్ ప్రతినిధులు పూసాల తిరుపతిని ప్రశంసా పత్రంతో సత్కరించారు. కార్మిక సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు, సమర్థ నాయకత్వం, శిక్షణ కార్యక్రమాల్లో చురుకైన పాత్రను గుర్తిస్తూ ఈ గుర్తింపును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పూసాల తిరుపతి మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు ఆనందంతో పాటు మరింత బాధ్యతను కూడా పెంచిందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. సదస్సులో కార్మిక సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, కార్మికులు-యాజమాన్యం మధ్య సత్సంబంధాల బలోపేతం, ఆధునిక శిక్షణ విధానాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. పూసాల తిరుపతికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు తెలంగాణ కార్మిక ఉద్యమానికి గర్వకారణమని ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొంటూ ఆయనకు అభినందనలు తెలిపారు.

మహిళపై దాడి కేసులో ప్రధాన నిందితుని రిమాండ్

వీణవంక, ప్రభాత వార్త :

వీణవంక మండలము కోర్కల్ గ్రామానికి చెందిన మహిళా పై అదే గ్రామానికి చెందిన సమీప బంధువులు ఇంటి సరిహద్దు, దారి వివాదము లో కర్ర రాంగోపాల్ రెడ్డి, అతని తండ్రి, అతని కుమారుడు కర్ర ప్రవీణ్ రెడ్డిలు ఆదివారం దాడి చేయడం, ఆమె మెడలోని బంగారు మంగళ సూత్రాన్ని బలవంతంగా లాక్కోవడం జరిగింది, బాధితురాలి హిర్యాదు మేరకు పోలీసులు పంచనామ నిర్వహించి 14 గ్రాముల బరువున్న పుస్తెల తాడును స్వాధీన పరచుకొని, ప్రధాని నిందితుడు రాంగోపాల్ రెడ్డి నీ సోమవారం హుజురాబాద్ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

భారీ వర్షాలకు మెట్‌పల్లి పెద్ద చెరువుకు గండి

- చైర్మన్ పర్యవేక్షణలో జేసీబీతో గండి పూడ్చివేత

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:





మెట్‌పల్లి పెద్ద చెరువుకు ఏర్పడిన గండి కారణంగా నీరు బయటకు వెళ్లి మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం పడుతుందనే ఆందోళనల నేపథ్యంలో, 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ వెంటనే స్పందించి సమస్యను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి దృష్టికి సోమవారం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్ మున్సిపల్, సాగునీటి శాఖ అధికారులను అప్రమత్తం చేసి, జేసీబీ యంత్రాల సహాయంతో గండి పూడ్చివేసే పనులను పూర్తి చేయించారు. దీంతో చెరువు నుంచి బయటకు వెళ్తున్న నీటి ప్రవాహాన్ని నిలిపివేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ చొరవతో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి స్పందించి సంబంధిత అధికారులతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించడం తో చెరువులోని నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మత్స్యకారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమస్యకు తక్షణ పరిష్కారం లభించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ ఘటనతో ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని చైర్మన్, సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు.గండి పూడ్చివేత పనులను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలారపు రాంబాబు, ఇరిగేషన్ ఏఈ, మున్సిపల్ డీఈ, పలువురు కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగకు ఏర్పాట్లు పూర్తి

మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మిమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పలు సౌకర్యాలను కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సోమవారం తెలిపారు.ఆలయ ప్రాంగణంలోని బోరు బావిలో నిరుపయోగంగా మారిన, కాలిపోయిన పాత మోటార్ పంపును తొలగించి, నూతన మోటార్ పంపును ఏర్పాటు చేసి స్విచ్ ఆన్ చేసి చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగకు వచ్చే భక్తులకు నీటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.పండుగ సందర్భంగా పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఆలయ పరిసరాల్లో నూతన డ్రైన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. అలాగే భక్తుల సౌకర్యార్థం స్లాటర్ హౌస్‌కు సంబంధించిన పనులను కూడా పూర్తి చేసినట్లు వెల్లడించారు. పండుగ రోజుల్లో పరిశుభ్రమైన వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా మున్సిపాలిటీ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పందిరి రమేష్, నునుగొండ నరేష్, గుడికందుల అజయ్, నాయకులు జక్కం బాబు, ఆలయ అర్చకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



నర్సింగ్ ఆఫీసర్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చిలుక అనిత కమలాకర్ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం సాధించి, హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, మాజీ సర్పంచ్ నేరెళ్ళ హేమలత శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామానికి చెందిన యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అనిత కమలాకర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.

దారి తప్పిన భాకిపై కఠిన చర్యలు కానిస్టేబుల్ సస్పెండ్

ముస్తాబాద్ ప్రభాతవార్త :

ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ను సిద్దిపేటజిల్లా శివారు ప్రాంతములో సోమవారం ఓమహిళతో చనువుగా ఉండగా అక్కడి స్థానిక రైతులు వీడియో తీసి నేరుగా జిల్లా ఎస్పీకి పంపించగా,వాస్తవాన్ని గమనించిన జిల్లా ఎస్పీ మహేష్ బాబు గితే ఆ కానిస్టేబుల్ ను సోమవారం సస్పెండ్ చేశారు.కానిస్టేబుల్ వ్యవహారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ అన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయవద్దు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహి స్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఆషామాషీగా తీసుకోవద్దని నిరక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పని చేసి నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాలని అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సర్ కార్యక్రమంపై పునఃశ్చరణ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా 100శాతం ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లను నందయ్య, జువ్వాడి కృష్ణారావులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మహిళా, కాంగ్రెస్ పార్టీ యువజన, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



సరూర్‌నగర్‌లో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు భారీగా తరలిరావాలి

టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా.రఘు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :



తెలంగాణలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణ లక్ష్యంగా ఆగస్టు 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఈ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే ఈ సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఆగస్టు 6న జరిగే ఈ మహాసభ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలుస్తుందని డాక్టర్ రఘు అన్నారు. కోరుట్ల నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడిగా అంగరి జీవన్ రాజ్

వెల్లుల్ల వాసి జీవన్ రాజ్ ఎంపిక పట్ల హర్షం

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా మండలం లోని వెల్లుల్ల గ్రామానికి చెందిన అంగరి జీవన్ రాజ్ ఎన్నిక పట్ల వెల్లుల్ల గ్రామస్తులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వెల్లుల్ల గ్రామ స్థులు, స్నేహితులు ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.వెల్లుల్ల గ్రామానికి చెందిన జీవన్ రాజ్ సాధారణ కుటుంబం నుంచి తన కృషి,క్రమశిక్షణ, సేవాభావంతో ఎదుగుతూ జిల్లా స్థాయి బాధ్యతలను చేపట్టడం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.పోలీసు శాఖలో సహచరుల విశ్వాసాన్ని పొందిన అంగరి జీవన్ రాజ్ జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని,వెల్లుల్ల గ్రామం పేరు జిల్లా వ్యాప్తంగా గర్వంగా వినిపించేలా చేసిన జీవన్ రాజ్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం అని గ్రామస్తులు ఆకాంక్షించారు.అలాగే జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన అంగరి జీవన్ రాజ్‌కు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు,పోలీసు శాఖ సహచరులు,గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియచేసారు.

హమాలి సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో పిర్యాదు

మెట్ పల్లి టౌన్,ప్రభాత వార్త :



హమాలీ సమస్యలు పరిష్కరించాలని పట్టణానికి చెందిన రేషన్ డీలర్లు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసారు. అంతరం డీలర్లు మాట్లాడుతూ ఎం యల్ స్ పాయింట్ నుండి వచ్చే బియ్యానికి హమాలీలు ఎక్కువ మొత్తం లో తీసుకుంటున్నారని అన్నారు రేషన్ కమీషన్ కూడా పెంచి డీలర్ల బాధలు తీర్చాలని ,గన్ని బ్యాగులు చినిగి పొయినవి రావడంవల్ల తరుగు కూడా వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు మురళి ,ఢీవీజన్ అధ్యక్షులు లక్ష ్మణ్ ,డీలర్లు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

బీఆర్ఎస్వీ నాయకులు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో వదేపదే చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల ప్రాణాలను రక్షించేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కోరారు.ఈ మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. గురుకుల పాఠశాలల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, పర్యవేక్షణలో నిరక్ష్యం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళనకరమని తెలిపారు.విద్యార్థుల ప్రాణాలను కాపాడేలా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు. ఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, మల్యాల ప్రవీణ్, శశి, విష్ణు, వరుణ్, ఆదిత్య, ఋషి కుమార్, వివేక్, సిద్ధార్థ, రాకేష్, మహేష్, అనీష్, అబి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రేపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షులు రొండ్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం టీషర్ట్స్,బై బెల్టులు అందజేశారు.సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో ప్రభాకర్ రెడ్డి తన మనుమరాలు రెడ్డమ్మగారి ఇషాని జన్మ దినం సందర్భంగా 24 మంది విద్యార్థులకు అందించారు.పాఠశాల ప్రాంగణములో ఉన్న 10 మంది అంగన్వాడీ పిల్లలకు పలకలను అందజేశారు.ఈ సందర్భంగా రొండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి



ప్రవీణ్,ఉప సర్పంచ్ కోదాని మహేష్,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్యదర్శి కె సదానందరెడ్డి,సభ్యులు నారాయణ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు యం స్రవంతి,రొండ్ల రాంరెడ్డి,రొండ్ల మల్లా రెడ్డి,కొంకటి ఆంజనేయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 38 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

చేనేత చైతన్య మహాసభ కరపత్రం ఆవిష్కరణ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న చేనేత చైతన్య మహాసభ కరపత్రాన్ని సోమవారం సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీగాద మైసయ్య, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం మాట్లాడుతూ మహాసభలో చేనేత కళాకారులు, చేనేత సహకార సంఘాల చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధి, పద్మశాలి సంఘ ఐక్యతకు ఈ సమావేశం దోహదపడుతుందని పేర్కొంటూ, పద్మశాలి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య, మోర రవి, కోశాధికారి ఎల్లె శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి గెంట్యాల శ్రీనివాస్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుజ్జె తార, ఉపాధ్యక్షురాలు పత్తిపాక పద్మ, కౌన్సిలర్ దర్శం అరుణతో పాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



ఎస్‌జిఎఫ్ సెక్రెటరీగా జోగినిపల్లి రవీందర్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : ఎస్ జి ఎఫ్ సెక్రెటరీగా జోగినిపల్లి రవీందర్ ను సోమవారం స్థానిక కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నుకోవడం జరిగిందని జిల్లా క్రీడా అధికారి అజ్మీర రామదాసు తెలిపారు. .ఈ సందర్భంగా జిల్లా క్రీడ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే క్రీడల షెడ్యూల్ ప్రకారంగా అన్ని క్రీడలను నిర్వహించుకోవాలని సూచించారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికితీసి మన జిల్లాను రాష్ట్రంలోనే ముందుంచి మన జిల్లా క్రీడాభివృద్ధికి కృషి చేయాలన్నారు .ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, జిల్లా స్పోర్ట్స్ నోడల్ ఆఫీసర్ దేవత ప్రభాకర్, పేట అధ్యక్షులు అనిల్ గౌడ్, సురేష్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గొట్టే అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి స్నేహితుల సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన సబ్బేర చంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా,ఆయన కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు.నిరుపేద కుటుంబం కావడంతో చంద్రయ్య కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా సోమవారం రూ 15 వేల నగదును మృతుని భార్యకు అందజేశారు.కష్టకాలంలో కుటుంబాన్ని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.చంద్రయ్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులు స్నేహితుల సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తులు కూడా వారి సేవాభావాన్ని అభినందించారు.కార్యక్రమంలో శ్రీనివాస్, వేణు,కనకయ్య,మహేందర్, తిరుపతి, దేవేంద్ర,సతీష్, యాదగిరి,రేణుక, రవి,రమేష్,కృష్ణ తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల వార్త

ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర నిలువ పదార్థాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాడు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం భోజనం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రణాళిక ప్రకారం చదివితే భవిష్యత్తు లో ఎంతో మేలు చేస్తుందని వివరించారు. విరామ సమయంలో విద్యార్థులు ఆటలు ఆడాలని సూచించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ 196 అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులు సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 5 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలనారు. వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు రాగా, సంబంధిత అధికారులకు అందజే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలలోనే సంపూర్ణ పౌష్టికాహారం

గంభీరావుపేట,ప్రభాతవార్త:

పుట్టిన బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం గంభీరావుపేట మండలం నాగంపేట, గోరంటాల గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముర్రు పాలు పుట్టిన బిడ్డకు ఎంతో శ్రేయస్కరమన్నారు. సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6 నెలల వరకు పట్టించాలని తద్వారా పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి తల్లిపాల ప్రాముఖ్యతతో కలిగే లాభాలు వివరించారు. తల్లిపాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి ,జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాకుండా పోలీసు అధికారుల సంక్షేమం,పరస్పర సహకారం,వృత్తిపరమైన అభివృద్ధి సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని ఆకాంక్షి ంచారు. పోలీస్ సిబ్బంది, అధికారులు ఎదుర్కొనే సమస్యలను బాధ్యతా యుతంగా గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా అసోసియేషన్ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ,జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్ని తెలిపారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా జీవన్ రాజ్,ఉపాధ్యక్షులుగా ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీకాంత్,కార్యదర్శిగా కిరణ్ కుమార్,జాయింట్ సెక్రటరీగా కేశవేని సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. మల్లేశం,ట్రెజరర్గా మాటి రమేష్ బాధ్యతలు స్వీకరించారు.అలాగే యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా అనుగుల మహేష్,ఎ. రాజేశ్వర్,కొలగాని జలపతి,డి. సౌందర్య,కొలుగాని మల్లేశం,గోశెట్టి విద్యానాథ్ ఎంపికయ్యారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్,నూతన కార్యవర్గ సభ్యులు,జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సమరసత సమాజ నిర్మాణమే భాజపా లక్ష్యం



జగిత్యాల జిల్లా
ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నారపాక అశోక్
జగిత్యాల టౌన్,ప్రభాత వార్త,

సమరసత సమాజ నిర్మాణమే భాజపా లక్ష్యం అని ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నరపాక అశోక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు సూచనల మేరకు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ నాయకత్వంలో వారణాసి నుంచి సంత్ గురు రవిదాస్ మహారాజ్‌కు సంబంధించిన పవిత్ర మట్టిని తీసుకువచ్చి, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా కలశాన్ని స్వీకరించి తెలంగాణకు తీసుకొచ్చినట్లు తెలిపారు.సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఖిసామాజిక సమరసతా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల ద్వారా సమానత్వం, సామాజిక ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేయడమే లక్ష్య మని భాజపా ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన పవిత్ర కలశ యాత్ర రాష్ట్రంలోని ప్రతి జిల్లా, మండలం, గ్రామానికి చేరుకుని సంత్ రవిదాస్ సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తుందని, ఈ కార్యక్రమాలు జూలై 29 నుంచి 2027 ఫిబ్రవరి 4 వరకు ఆరు నెలలపాటు కొనసాగుతాయని చెప్పారు.సంత్ రవిదాస్ మహారాజ్ సమానత్వం, సామాజిక న్యాయం, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్న ఆయన, కుల, మత, వర్గ వివక్షలకు వ్యతిరేకంగా ప్రేమ, సేవ, భక్తి, సమరసతను బోధించారని అన్నారు.ఖిసబ్కా సాథ్-సబ్కా వికాస్-సబ్కా విశ్వాస్-సబ్కా ప్రయాస్ఖి సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలో సామాజిక ఐక్యతను బలోపేతం చేయడమే ఈ అభియాన్ ఉద్దేశ్యమని వివరించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సంత్ రవిదాస్ మహారాజ్ వంటి మహనీయులను భారతీయ జనతా పార్టీ అత్యున్నత గౌరవంతో స్మరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం వారి స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో అమలవుతున్న సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీ వర్గాలకు విశేష ప్రయోజనాలు చేకూరు తున్నాయని పేర్కొన్నారు.అలాగే ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్ర శేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరిబాబులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఈ అభియాన్ లో భాగంగా సంత్ రవిదాస్ చిత్రపటాలకు నివాళులర్పించడం, దీప ప్రజ్వలన, సమరసత ప్రతిజ్ఞ, యువత, మహిళలు, ఎస్సీ సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో అవగాహన, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమరస సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, బీజేపీ ఎస్సీ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, నలువల తిరుపతి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్, కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, నాయకులు మర్రిపెల్లి సత్యం, జున్ను రాజేందర్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు తడగొండ అంజయ్య, కొత్తూరి అంజి, బెక్కం అశోక్, సట్ట రవి రాజు, ఉయ్యాల స్వామి, కొత్తూరి బాబు, గిరిమ్మల్ల రఘు, అంకమళ్ల అనిల్, ఎస్సీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతం లాంటివి : సిడిపిఓ జయప్రద

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పుట్టిన అరగంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని జగిత్యాల సిడిపిఓ జయప్రద అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం జగిత్యాల అర్బన్ 1వ సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ పులి రమ, సిడిపిఓ జయప్రద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ముర్రుపాలు మొదటి టీకా లాగా పని చేస్తుందన్నారు. ఆరు నెలలు నిండేదాక తల్లిపాలు తప్ప ఎలాంటి ద్రవపదార్థాలు ఇవ్వకూడదన్నారు. బిడ్డలకు పాలు ఇవ్వని తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. గర్భవతులు ఆకుకూరలు, తాజా కూరగాయలు తీసుకోవాలని, ఆయోడిన్ ఉప్పు , పప్పు దినుసులు ఎక్కువ శాతం తీసుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఏడు నెలల



పిల్లలకు బాలామృతాన్ని కచ్చితంగా తినిపించాలని అందులో ఐరన్, ఎ, బి.సి విటమిన్లతో పాటు పోలిక్ యాసిడ్ ఉంటుందని ఇవి ఎదిగే బిడ్డలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ సందర్భంగా ఏడు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మమత, కవిత అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, సౌజన్య, ఏఎన్ఎం శిరీష, ఆశ లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

యోగాసనంలో జగిత్యాల చిన్నారి జవ్వాజి ఆరాధ్య అరుదైన రికార్డ్

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

జగిత్యాల అర్బన్ ,ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన జవ్వాజి ఆరాధ్య అనే ఎనిమిదేళ్ల చిన్నారి యోగాసనాల్లో అరుదైన ప్రతిభను కనబరిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ (ఐబిఆర్) లో స్థానం సంపాదించుకుంది. ఆరాధ్య రాజభుజంగాసనం (కింగ్ కోబ్రా పోజ్) భంగిమను యోగా మ్యాట్‌పై ఏకంగా 14 నిమిషాల 33 సెకన్ల పాటు నిరంతరాయంగా వేసి ఈ ఘనత సాధించింది. 2018 జనవరి 30న జన్మించిన ఆరాధ్య, తన 8వ ఏటనే అత్యంత కష్టతరమైన ఈ యోగాసనాన్ని సుదీర్ఘ సమయం వేసి అందరినీ అబ్బురపరిచింది. చిన్నారి సమర్పించిన ఆధారాలను, వీడియోలను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఎడిటోరియల్ బోర్డు నిపుణులు సమగ్రంగా పరిశీలించి, జనవరి 30న ఈ రికార్డును అధికారికంగా ఖరారు చేస్తూఐబీఆర్ అచీవర్స్ బిరుదును ప్రకటించారు. ఎంతో ఓర్పు, క్రమశిక్షణతో ఆరాధ్య సాధించిన ఈ అరుదైన పురస్కారం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు, పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారికి అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి జగిత్యాల జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో చాటిచెప్పడం పట్ల పలువురు ప్రముఖులు ఆరాధ్యను కొనియాడారు.

గుల్లపేట గ్రామ పంచాయతీలో తల్లిపాల వారోత్సవాల నిర్వాహణ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామ పంచాయతీలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని తెలిపారు.బిడ్డ పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం ఎంతో ముఖ్యమని,ఇవి బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలను అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు.అనంతరం అంగన్వాడీ సూపర్ వైజర్ పవిత్ర మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు.పుట్టిన ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,నీరు గానీ ఇతర ఆహారం గానీ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తల్లిపాలు ఇన్‌ఫెక్షన్లు,వ్యాధుల నుండి రక్షణ కల్పించడమే కాకుండా శిశువు మెదడు ఎదుగుదలకు,శారీరక,మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని,తల్లిబిడ్డల మధ్య అనుబంధాన్ని బలపరుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాగర్, పంచాయతీ కార్యదర్శి నహిమోద్దిన్,ఏఎన్ఎం సునీత,ఆశా కార్యకర్తలు రాధ,రాజమణి, అంగన్వాడీ టీచర్లు స్వప్న,జమున,ప్రేమలతతో పాటు గ్రామ ప్రజలు,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని మెడికల్ కాలేజీ ఆర్‌అండ్‌బీ రోడ్ విస్తరణ, 11 కేవీ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా రేపు (ఆగస్టు 4, మంగళవారం) ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి తెలిపారు.ఈ మేరకు 11 కేవీ టౌన్4 ఫీడర్ పరిధిలోని భాగ్యనగర్, ఆర్ఎన్‌బీ నగర్, గణేష్ టెంపుల్ పరిసరాలు, కరీంనగర్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని వెల్లడించారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

సత్వర పరిష్కారమే అధికారుల లక్ష్యం కావాలి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పాశం సరోజన తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు,బాలింతలకు వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,తల్లులు పోషకాహారం తీసుకోవడం ద్వారానే స్వచ్ఛమైన ఆహారం బిడ్డలకు అందుతాయని దీంతో పిల్లలు ఆరోగ్యంగా,దృఢంగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెత్తుల స్వరూప,ఉప సర్పంచ్ నీలు కళావతి,కార్యదర్శి మంచికట్ల శారద,వార్డు మెంబర్ కొమ్మెర సాహిత్య,ఆశ వర్కర్ లలిత,గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు..

ట్రాక్టర్ కేజీవీల్స్‌తో యథేచ్ఛగా రోడ్డు ధ్వంసం

నిఘా లోపం, సంబంధిత శాఖకు పట్టింపేది

ఇప్పటికే దాదాపు 80 శాతం మేరకు రోడ్డు నష్టం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి నుంచి ఇందుర్తి కి వచ్చే మార్గాన కేజీ వీల్స్ తో ట్రాక్టర్ సోదరులు విన్యాసాలు చేస్తూ రోడ్డును ధ్వంసం చేస్తున్న ఫోటోలు, వీడియోలు సోమవారం రోజున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన దృశ్యాలు ప్రభాత వార్త దృష్టికి వచ్చాయి. రోడ్డు అభిమానులు ప్రభాత వార్తతో మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా తారు రోడ్డు లేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు అదే రోడ్డును ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ తో రోడ్డు మీద యథేచ్ఛగా ఇష్టా రాజ్యాంగా నడుపుతూ రోడ్డును పాడుచేస్తున్నారని గాగిరెడ్డిపల్లి గ్రామస్తుడు గట్టు ప్రశాంత్ ఆరోపిస్తున్నారు. 50 ఏళ్ల తారు రోడ్డు కలను ట్రాక్టర్ సోదరులు విచ్ఛిన్నం చేస్తున్నా పట్టించుకునే అధికారి లేకపోవడం దుర దృష్ట కరమని వారు అంటున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికైనా రోడ్డు మీద కేజీవీల్స్ నడపకుండా కఠిన ఆంక్షలు విధించాలని పోలీస్ శాఖ ను ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

న్యాయవాదుల ఆటల పోటీలు ప్రారంభం

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఆటల పోటీలలో భాగంగా సోమవారం నిర్వహించిన క్యారం బోర్డ్ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్,మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాదులకు క్యారం, స్లేయింగ్ కార్డ్స్, క్విజ్, చెస్, సాంగ్స్, డాన్స్, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మ ణ్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి బెజ్జంకి శ్రీకాంత్ లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి స్వాతంత్ర దినోత్సవం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్,పోటీల ఇంచార్జ్ అర్జిత్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గోరింటాకు వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



ఆషాఢ మాసం సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూరులో మహిళలు గోరింటాకు వేడుకను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మహిళలంతా ఒకేచోట చేరి పసుపు, కుంకుమలతో అలంకరించుకుని, చేతులకు గాజులు ధరించి గోరింటాకును దంచుకుని పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఆనందంగా వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన ఆచారమని తెలిపారు. లక్ష్మీ దేవికి పసుపు, కుంకుమ, గోరింటాకు ఎంతో ప్రీతిపాత్రమైనవని, వాటిని ధరించడం వల్ల ఇంట్లో ఐశ్వర్యం, శుభం కలుగుతాయని విశ్వసిస్తున్నామని తెలిపారు.శాస్త్రీయంగా కూడా ఆషాఢ మాసంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుందని, పసుపు, గోరింటాకు వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు.ఈ సంప్రదాయాలను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని మహిళలు పేర్కొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణి

తిమ్మాపూర్, ప్రభాత వార్త



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో విజన్ రిస్యూ యన్ జి ఓ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటి లావణ్య గారు ఉప సర్పంచ్ మెరుగు మోహన్ గారు వార్డు సభ్యులు పోలంపల్లి కమ్యూనిటీ మొబిలైజర్ రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు

కరీంనగర్ వార్త

తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలి

-అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. ఈనెల 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను సోమవారం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయిలో గర్భిణీలు బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, ముర్రుపాలలోని రోగనిరోధక శక్తి వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి అక్కడి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలనే విషయాన్ని తెలియజేయాలన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన సమావేశ ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యం వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఐసిడిఎస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఎన్సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో హరితహారం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఎన్సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ప్రతి క్యాడెట్ ప్రాథమిక బాధ్యతని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడడమంటే దేశాన్ని కాపాడటంతో సమానమని అన్నారు.. హరితమే బలం, పర్యావరణమే సంపద అనే నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, చెట్ల పెంపకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఏఎన్ఓ సందీప్ సింగ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో వెలమ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో సోమవారం మండలంలోని వెలమ కులస్తుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, యువకులు, ప్రజాప్రతినిధులు హాజరై పరస్పరం ఆత్మీయంగా కలుసుకున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా



విజయం సాధించి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మడికొండ సురేందర్‌రావు, పోల్సాని వేణురావు, పోల్నేని వేణురావులను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మడికొండ సురేందర్ రావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, యువతలో ఐక్యత, విద్య, ఉపాధి అవకాశాల పెంపు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వెలమ కులస్తుల మధ్య పరస్పర సహకారం మరింత బలోపేతం కావడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను తరచూ నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని

బిజెపి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇంజనీరింగ్ విద్యార్థులను ఇడియట్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సిగ్గు చేటు అని, వెంటనే విద్యార్థులకు సిఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.జమ్మికుంట



బిజెపి పార్టీ, యువ మోర్చా ఆధ్వర్యంలోఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, యువ మోర్చా అధ్యక్షుడు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సంగ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులతో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయక చాలా మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు.పెండింగ్ ఉన్న 15 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, అడువాల శ్రీధర్, శ్రీవర్తి ప్రవీణ్, గట్టు సాయిరాం, ప్రణీత్, పసునూటి శివ, పనికారి రమేష్, పొడెటి అనిల్, సిరియాల విజయ్, కొలకాని అరవింద్, చందా సంతోష్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ధ్యేయం.....

అక్రమంగా ఇసుక డంపులు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు.....

ఏసీపి మాధవి,సిఐ రామకృష్ణ గౌడ్...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త

;ప్రజల శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ధ్యేయమని, అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.జమ్మికుంట మండలంలోని వావిలాల,గండ్రపల్లి, విలాసాగర్ గ్రామాలలో కరీంనగర్ సిపి మహమ్మద్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సోమవారం



తెల్లవారుజామున డివిజన్ స్థాయి పోలీసులతో పాటు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రత్యేక పోలీస్ బలగాలతో కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు గ్రామాలలో ఉన్న అక్రమ ఇసుక నిలువలను పరిశీలించడంతో పాటు అనుమతి లేని 29 ద్విచక్రవాహనాలను పట్టుకొని జరిమాన విధించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి మాధవి, జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో అక్రమ ఇసుక నిల్వలు ఉంచినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విలాసాగర్ గ్రామంలో అక్రమ ఇసుక నిలువలు ఎక్కువగా ఉన్నాయని , పలుమార్లు కేసులు చేసి జరిమానాలు విధించినప్పటికీ మార్పు రావడంలేదని అన్నారు. ఇకనుండి రెండుసార్లు కేసులు అయినట్లయితే ట్రాక్టర్లను తిరిగి ఇవ్వడం జరగదని వారు తెలిపారు. అదేవిధంగా గ్రామాలను కొత్త వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపి వాసంశెట్టి మాధవి, జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్, జమ్మికుంట ఎస్సై రమేష్, ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్, వీణవంక ఎస్సై తిరుపతి, హుజురాబాద్ డివిజన్ పరిధిలోని సీఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ల్ ఓ సి ఇప్పించిన ప్రణవ్ కు కృతజ్ఞతలు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము ఎల్బాక గ్రామానికి చెందిన నేదురు అనిల్ అనారోగ్యానికి గురై మూడు రోజుల క్రితం చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరగా,అతనికి వైద్యానికి సరిపడే డబ్బులు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ చొరవతో హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కృషితో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారముతో సోమవారం వైద్యానికి సరిపడే రెండు లక్ష 50 వేల రూపాయల ఎల్ ఓ సి ఇప్పించినందుకు మంత్రి, ప్రణవ్ లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


VEMULA SRINIVASULU
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.1047/CMRF-LOC/2026, Dated:03-08-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,
Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of indoorable Req.
Ref:- 1. Letter from the SRI PRABHAKAR PONNAM, Hon'ble MINISTER FOR TRANSPORT, BC WELFARE, R.R.I.P.M.&B.

The Hon'ble Chief Minister desires that the treatment of Nandu Aruj S/O NEERI PRASAD [illegible] BONTHAPALLE, VEENAVANKA, KARIMNAGAR, KARIMNAGAR be extended by the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs. 2,50,000/- (Rupees Two Lakh Fifty Thousand Only) towards NCC Tuberculosis.

Necessary action may please be taken for providing treatment to the indoorbed and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI PRABHAKAR PONNAM.,
Hon'ble MINISTER FOR TRANSPORT, BC WELFARE
Copy to:
Nandu Aruj
S/O NEERI PRASAD
[illegible] BONTHAPALLE, VEENAVANKA, KARIMNAGAR, KARIMNAGAR

జమ్మికుంట మండలం ఎమ్మార్పీఎస్ ఏంఎస్పి

అనుబంధ సంఘాల సమావేశం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల ఇన్చార్జి తునికి వసంత్ మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో నూతన గ్రామ కమిటీలు, మండల కమిటీ, జెండా గద్దెల నిర్మాణం మరియు సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచెంద్రం మాదిగ, రాష్ట్ర నాయకులు మారపెల్లి శ్రీనివాస్ మాదిగ, కేశవపట్నం మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ, హుజురాబాద్ మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య మాదిగ, సైదాపూర్ మండల ఇంచార్జి మిట్టపల్లి రాజేష్ మాదిగ, మోలుగూరి అశోక్ మాదిగ, మోతే మహేందర్ మాదిగ, మోతే స్వామి మాదిగ, దొడ్డే అనిల్ మాదిగలతో పాటు పలువురు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

టీపీటీఎఫ్ డిమాండ్ పెండింగ్ డీఏలు, ఆరోగ్య కార్డులు

విడుదల చేయాలని ఉపాధ్యాయుల ఆందోళ

కమలాపూర్: ప్రభాత వార్త.

పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీపీటీఎఫ్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, మర్రిపెల్లిగూడెం, ఉప్పల్, వంగపెల్లి, కమలాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ,



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే పీఆర్సీ రిపోర్టు తెప్పించుకుంటానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలతో పాటు ఉపాధ్యాయుల వివిధ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నూతన ఆరోగ్య పథకం కోసం గత మూడు నెలలుగా ఉపాధ్యాయుల వేతనం నుండి 1.5!! కోత విధిస్తున్నా ఇప్పటివరకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయకపోవడం సరికాదన్నారు. వెంటనే ఆరోగ్య పథక మార్గదర్శకాలను విడుదల చేసి, ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించి, వారికి రెగ్యులరైజేషన్ వర్తింపజేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేసే జీవో 25ను సవరించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశాల్లో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, గొడిశాల రమేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉజ్జేతుల రాజు, లకుం భాస్కర్, నాయకులు భైరోజు వెంకటేశ్వర్లు, రాములు నాయక్, నిగ్గుల భిక్షపతి, మురళీమోహన్ తో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళపై దాడి కేసులో ప్రధాన నిందితుని రిమాండ్.

వీణవంక, ప్రభాత వార్త :

వీణవంక మండలము కోర్కల్ గ్రామానికి చెందిన మహిళా పై అదే గ్రామానికి చెందిన సమీప బంధువులు ఇంటి సరిహద్దు,దారి వివాదము లో కర్ర రాంగోపాల్ రెడ్డి,అతని తండ్రి,అతని కుమారుడు కర్ర ప్రవీణ్ రెడ్డిలు ఆదివారం దాడి చేయడం,ఆమె మెడలోని బంగారు మంగళ సూత్రాన్ని బలవంతంగా లాక్కోవడం జరిగింది,బాధితురాలి హిర్యాదు మేరకు పోలీసులు పంచనామ నిర్వహించి 14 గ్రాముల బరువున్న పుస్తేల తాడును స్వాధీన పరచుకొని,ప్రధాని నిందితుడు రాంగోపాల్ రెడ్డి నీ సోమవారం హుజురాబాద్ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారం సందీప్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 12000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిరక్ష్యం కారణంగా ప్రతి ఏట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 లక్షల మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసిందని, తాము అధికారంలోకి వస్తే బకాయిలు చెల్లించడంతో పాటుగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందన్నారు. ప్రైవేట్ కాలేజీలు, ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని అన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మారం సందీప్, ఎస్ ఎఫ్ ఎస్ రాష్ట్ర కన్వీనర్ ఓమేష్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర కార్యదర్శి అరవింద్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్, నాయకులు సిద్ధార్థ, శివ, దినేష్, కార్తీక్, శైలజ, మోనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణిని కాపాడుకుందాం... కార్మికులను రక్షించుకుందాం

సెప్టెంబర్ 9 నుంచి టిబీజీకేఎస్ చైతన్య యాత్రలు

బొగ్గు బ్లాకులన్నీ నామినేషన్ పద్ధతిలో సింగరేణికే ఇవ్వాలి

రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తేనే సంస్థకు ఊపిరి

గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

గోదావరిఖనిలో టిబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఉనికిని కాపాడుకోవడంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రకటించింది. సెప్టెంబర్ 9 నుంచి సింగరేణి వ్యాప్తంగా చైతన్య యాత్రలు, గేట్ మీటింగ్లు నిర్వహించి కార్మికులను చైతన్యవంతులను చేస్తామని సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. గోదావరిఖని ప్రెస్క్లబ్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి భవిష్యత్తుకు కీలకమైన బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా నామినేషన్ పద్ధతిలో సంస్థకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాకుల వివాదాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, శ్రావణపల్లి, కేకే-6 గనులను ఆలస్యం చేయకుండా సింగరేణికి అప్పగించాలని కోరారు. మనుగూరు పీకే-ఓసీ-2 డీప్సైడ్ బ్లాక్ విషయంలో జెన్కో పోటీ నుంచి తప్పుకుంటే కేటాయిస్తామని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆచరణ సాధ్యం కానివని విమర్శించారు. 2018లో సీపీఎస్ఈయూ హోదా కోల్పోవడంతో పర్యావరణ, అటవీ అనుమతులు ఆలస్యమవుతున్నాయని, దీంతో గొలేటి, మాదారం, కేకే ఓసీ, పూసపల్లి, మనుగూరు విస్తరణ ప్రాజెక్టులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని అనుమతులు పూర్తి చేయాలని కోరారు.జెన్కో, ట్రాన్స్కో నుంచి రావాల్సిన బకాయిలు ప్రస్తుతం రూ.60 వేల కోట్లకు చేరాయని రాజిరెడ్డి పేర్కొన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, ఆర్థిక నిర్వహణ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయని చెప్పారు. నెలకు కనీసం రూ.5 వేల కోట్ల చొప్పున చెల్లింపులు జరిపితేనే సింగరేణి ఆర్థికంగా గట్టెక్కుతుందని అన్నారు.కార్మికులపై డిస్మిసల్స్, ఇంక్రిమెంట్ల కోతలు, క్వార్టర్ల పేరుతో వేధింపులు మానుకోవాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఉద్యోగ భద్రతను దెబ్బతీసే చర్యలను సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.టిబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ, సెప్టెంబర్ 9తో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగుస్తున్నందున అన్ని సంఘాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొత్త వేజ్బోర్డు కమిటీ ఏర్పాటు కోసం త్వరలోనే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కలవనున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో నూనె కొమరయ్య, చెల్పూరి సతీష్, దూట శేషగిరి, వాసర్ల జోసెఫ్, రొడ్డ సంపత్, మాసాడి సాయిచరణ్, రహమాన్, గడ్డి శ్రీనివాస్, జనగామ ప్రమోద్, నూనె సతీష్, ప్రసన్నకుమార్, అబ్దుల్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

హర్ష హై స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: కనుకుల గ్రామంలోని హర్ష హై స్కూల్లో సోమవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ విద్యావేత్త ఎం. శంకరయ్య మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ పౌరుషానికి, ప్రజల రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. నేటి తరానికి సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ష హై స్కూల్ కరస్పాండెంట్ ఎం. ఉమాదేవి, పాఠశాల డైరెక్టర్ ఎస్కే. ఇక్బాల్, సాధన కళాశాల ప్రతినిధి వి. కిరణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే సింగరేణి విజయం: ఏఐటీయూసీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

మణుగూరు పీకేఓసీ2 డీప్సైడ్ బొగ్గు బ్లాక్ను సింగరేణి 6.5 శాతం రెవెన్యూ షేర్తో దక్కించుకోవడం కార్మికుల ఐక్య పోరాటాల విజయమని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్కుమార్ తెలిపారు. జెన్కోను వేలం ప్రక్రియ నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గేట్ మీటింగ్లు, కార్మిక చైతన్య కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. సింగరేణికి బ్లాక్ దక్కడంతో సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉపాధి భద్రత, తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించబడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణ, కార్మిక హక్కుల కోసం భవిష్యత్తులోనూ ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



పెద్దపల్లి వార్త



గోదావరిఖని యువకుడి ఘన విజయం

శశాంక్ను సన్మానించిన కోరుకంటి చందర్

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



భారత అటవీ సేవలో దేశవ్యాప్తంగా 78వ ర్యాంకు, తెలంగాణ రాష్ట్రంలో తొలి ర్యాంకు సాధించి గోదావరిఖని ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన శశాంక్ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం ఎన్టీపీసీ కృష్ణనగర్లో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించిన కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. ఉమా మహేశ్వర్-నాగలక్ష్మి దంపతుల కుమారుడైన శశాంక్ తన ప్రతిభ, కృషి, పట్టుదలతో జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు సాధించడం అభినందనీయమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ విలువలను చిన్నప్పటి నుంచే అలవర్చుకున్న శశాంక్ భారత అటవీ సేవలోనూ అదే నిబద్ధతతో దేశానికి, ప్రకృతికి సేవలందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.గోదావరిఖని ప్రాంతం ఎన్టీపీసీ కృష్ణ నగర్ నుంచి ఇలాంటి అరుదైన ఘనత సాధించడం ప్రతి విద్యార్థికి, యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శశాంక్ విజయగాథ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకున్న యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు మూల విజయరెడ్డి, ఈదునూరి శ్రీకాంత్, కల్వచర్ల కృష్ణవేణి, మారుతి, జనగామ శంకర్, ఆకుల రాజారాం, వీరాలాల్, వొల్లాల కమలాకర్, వేణు, సరళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్లో ఐపీఎస్ విద్యార్థుల సత్తా

-రాష్ట్ర స్థాయికి ఏడుగురు ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.అండర్6 బాలబాలికల విభాగంలో రేష్మిక, ఆరుహీ, మోహన్ రావు, అండర్8 బాలుర విభాగంలో శివాన్ష్, అండర్10 బాలుర విభాగంలో శ్రేయన్ గౌడ్, సూర్య నంద, దేవాన్ష్ తమ తమ ఈవెంట్లలో మెడల్స్ సాధించి ఈనెల 7న హనుమకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన పీఈటీలు సత్యం, సతీష్, జ్యోతి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లు పూర్తయినా...నోటిఫికేషన్ల జాడే లేదు

- కాంగ్రెస్ వి నోటి మాటలే తప్ప... ఉద్యోగాల ఊసే లేదు
- అటుకెక్కిన 4వేల నిరుద్యోగ భృతి
- కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ల కిందనే ఇంతవరకు భర్తీ
- రామగుండం డిజిటల్ సభ్యత్వ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఉద్యోగాల నోటిఫికేషన్ల జాడలేదు... పోస్టులపర్తి లేదు.. ఇప్పటివరకు కేవలం కెసిఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ ల కిందనే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది తప్ప కొత్తగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చింది లేదని రామగుండం బి ఆర్ ఎస్ డిజిటల్ సభ్యత్వ ఇన్చార్జి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చొప్పదండిలో మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రేవంత్ సర్కార్ రెండున్నర ఏళ్ల పరిపాలన పూర్తయిన ఇంతవరకు కొత్తగా నోటిఫికేషన్లు వేసింది లేదు. ఉద్యోగాలు ఇచ్చింది లేదని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్ల కిందనే ఉద్యోగాల భర్తీ జరిగింది తప్ప కొత్తగా చేసింది ఏమీ లేదని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ లో ముఖ్య మంత్రి స్వయంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు 4000 రూపాయల భృతిని ఇస్తామని ఇచ్చిన హామీ ని సైతం విస్మరించారని పేర్కొన్నారు. 2024 ఆగస్టులో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టి 15 రకాల నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ ఇచ్చింది లేదని విమర్శించారు. 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసింది కేవలం 16,978 మాత్రమేనని మిగతా 50వేల 785 ఉద్యోగాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చినవేనని పేర్కొన్నారు. తెలంగాణలో నిరుద్యోగులు, ఉద్యోగాలు లేక వయస్సు మితిమీరిపోతూ నానా వేదనను అనుభవిస్తున్నారని, చాలా మంది యువత, విద్యార్థులు రెండున్నర సంవత్సరాలుగా ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం అడికాపులు కాస్తున్నారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని కాంగ్రెస్ కు కొనసాగే హక్కు లేదని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మరో ప్రక్క విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కూడా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పటికైనా మాట ఇచ్చిన విధంగా నోటిఫికేషన్లు అన్ని వేసి ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని, అలాగే నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతిని అమలు చేయాలని రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.



కాళేశ్వరం,ఎల్లంపల్లి జలాలపై చర్చకు సిద్ధమా ?

బిఆర్ఎస్ నాయకులకు సవాలు చేసిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్

రామడుగు, ప్రభాతవార్త:

బి ఆర్ ఎస్ నాయకులు కాళేశ్వరం బాట పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని , కాళేశ్వరం ఎల్లంపల్లి జలాలపై చర్చకు సిద్ధమా..? అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోల రమేష్ అన్నారు.. సోమవారం రామడుగు మండలం లక్ష్మీ ృపూర్ గ్రామంలోని గాయత్రి పంపు వద్ద చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కోల రమేష్ జవ్వాజి హరీష్ లు మాట్లాడుతూ బిఆరెస్ ప్రభుత్వ హయంలో వేలాది కోట్ల రూపాయలతో కాలేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద నిర్మించి కూలేశ్వరం ప్రాజెక్టుగా నామకరణం చేసుకోవాలని సూచించారు. ఆదివారం బిఆరెస్ నాయకులు ఎల్లంపల్లి, నంది మేడారం లక్ష్మీ ృపూర్ పంప్ హౌస్ లను పరిశీలించి అనంతరం వేద పండితులతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించరన్నారు.ప్రభుత్వం మంత్రులపై బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకి రవిశంకర్ మాజీ ఎంపీ వినోద్ కుమారులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఖండించారు. ఆనాటి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టు, ఇందిరమ్మ వరద కాలువ నిర్మించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.. గోదావరి వరద జలాలు ఎల్లంపల్లి కి వస్తుంటే కాలేశ్వరం నీళ్లు ఎల్లం పెళ్లికి వస్తున్నాయని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ లు స్థానిక నాయకులతో కలిసివిషపు వార్తలు ప్రజలకు ప్రచారం చేస్తున్నారన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు కట్టిన చోటికి వెళ్లకుండా ఎల్లంపల్లి నంది మేడారం గాయత్రి పంప్ హౌస్ల వద్దకు వచ్చి బిఆరెస్ నాయకులు వెళ్లడం ఏంటని ప్రశ్నించారు..బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు మాట్లాడుతూ కాళేశ్వరం కట్టిన కన్నెపల్లి పంప్ హౌస్ వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులం రావడం సిద్ధంగా ఉన్నామని మీరు ఎప్పుడు వస్తారో పత్రికా ముఖంగా రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో రైతుల పంటలు ఒక్క మడి కూడా ఎండ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్,బీసీ సెల్ జిల్లాచైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మంత్రి మహేందర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ నాగభూషణ్ రెడ్డి సునీల్ యాదవ్ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఉపాధ్యక్షులు పిండి సత్యం రెడ్డి , జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, రామడుగు సర్పంచ్ మొయిజ్ సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు రూ.3.50లక్షల మిశ్రమ బంగారు గొలుసు విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు ఓ భక్త కుటుంబ భక్తిశ్రద్ధలతో సుమారు రూ.3.50లక్షల విలువైన 37 గ్రాముల రాళ్లతో కూడిన మిశ్రమ బంగారు గొలుసును విరాళంగా అందజేసింది. బ్రహ్మంగారి వీధికి చెందిన విద్యాసాగర్ సురేఖ దంపతులు సోమవారం ఈ గొలుసుకును స్వామివారికి కానుకగా సమర్పించారు. దేవస్థానం అధికారులు



ఈ గొలుసు బరువు 37 గ్రాములుగా, విలువ సుమారు రూ.3.50 లక్షలుగా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఈవో ఎల్.రమాదేవికి బంగారు గొలుసును అందజేయగా, దేవస్థానం తరుపున అధికారిక రశీదును జారీ చేసి విరాళాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఆలయ ఉద్యోగులున్నారు. దేవస్థానం అధికారులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహంతో వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

చొప్పదండి వార్త



చొప్పదండి గురుకుల బాలికల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు

చైర్మన్ గా సంబోజి సునీల్

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల చొప్పదండి నందు విద్యా సంవత్సరం 2026-27కు గాను సోమవారం నూతన పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రతి తరగతి నుండి ఒక్కో తల్లిదండ్రిని కమిటీ సభ్యులు ఎంపిక చేయగా, సంబోజి సునీల్ ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర ప్రగతి కోసం నూతన పేరెంట్స్ కమిటీతో కలిసి సమర్థవంతంగా పని చేస్తాను పాఠశాల యాజమాన్యంతో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార దిశగా పని చేస్తానని పేర్కొన్నారు. కమిటీ మెంబర్స్ గా పాముల రమణ, సత్తయ్య, సునీత, పిట్ట భూమయ్య, రాజేష్, గంగయ్య, చిరంజీవి, రజిత, ప్రవీణ్, మునిందర్, నరసయ్య లను ఎన్నుకున్నారు. పేరెంట్స్ కమిటీ సభ్యులకు, గురుకుల్ పాఠశాల ఉపాధ్యాయులందరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, దీప్తి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బంగారు పథకాలు సాధించిన సైనిక్ స్కూల్ విద్యార్థులు

చొప్పదండి,ప్రభాతవార్త:



కరీంనగర్‌లో నిర్వహించిన 5వ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మా క్యాడెట్లు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు అని సైనిక్ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు పేర్కొన్నారు. అలాగే వారు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు.బంగారు పతక విజేతలు గా నిలిచినవారుఆర్. అభిషేక్ (అండర్18) లాంగ్ జంప్, 200 మీటర్లుఈ. వివేకానందు (అండర్16) జావెలిన్ త్రో,ఎం. గౌతమ్ (అండర్14) జావెలిన్ త్రో వెండి పతక విజేడి. భరత్ కుమార్ (అండర్18) 100 మీటర్లు కాంస్య పతక విజేతలుగా నిలిచిన వారుడి. భరత్ కుమార్ (అండర్18) లాంగ్ జంప్,కె. రామ్‌చరణ్ (అండర్18) జావెలిన్ త్రోఈ విజేతలను డైరెక్టర్, ప్రిన్సిపాల్ రాజదత్త, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వి పి శ్రీనివాస్, జె.వి.పి ప్రమోద్, వ్యాయామ ఉపాధ్యాయులు లు విక్రమ్, సుమన్ కళాశాల సిబ్బంది అందరూ అభినందించారు.మా క్యాడెట్ల ఈ విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ విజయాలు సాధించాలని కోరారు.

అభివృద్ధిపై సమీక్ష సమావేశాలు

చొప్పదండి,ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలపై 45 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలను నిర్వహించాలని గ్రామీణాభివృద్ధి అదరపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు సమీక్ష సమావేశాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు, మండల అధికారులు తో 5న సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశం కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరవుతారని, మండల పరిధిలోని సర్పంచులు, మండల అధికారులు తప్పనిసరి పాల్గొనాల్సిందిగా కోరారు.

కాళేశ్వరం తెలంగాణకు గుండెకాయ లాంటి గొప్ప వరం

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త):



బోయినిపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం చిమ్ముతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బద్నాం చేయడానికి కాంగ్రెస్ నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని, కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల, మేడారం, లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్, మిడ్ మానేరు వంటి అనేక నిర్మాణాతలతో కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమేనని గుర్తు చేశారు.నీటిని విడుదల చేస్తే కేసీఆర్ గారికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ఇన్ని రోజులు నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటిని సక్రమంగా విడుదల చేసి మిడ్ మానేరు నిండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేశారు.అలాగే మార్లపేట గ్రామంలోని వరద కాలువ వెంట ఉన్న విలాసాగర్ చెరువును గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గౌరవ కేటీఆర్ గారు రూ.2 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ ద్వారా నింపించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారని తెలిపారు. ఆ సందర్భంగా స్థానిక రైతులు కేటీఆర్ కి అభినందనలు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కేసీఆర్ ని బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకెల సత్యనారాయణ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి కర్ణాకర్, మల్లా రెడ్డి ,స్వామి, బత్తిని కమల్ గౌడ్, బోయినీ రాజు, కన్నం సాగర్, తొంటి మధు, లింగయ్య, రషీద్, చెందు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక కార్మిక వర్గాలు, వ్యవసాయ కూలీలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొనాలి

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త):



తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం ఆధ్వర్యంలో, బూరుగుపల్లి గ్రామములో కరపత్రం విడుదల చేశారు.ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలి అని పేర్కొన్నారు..మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి,, "వికసిత్ భారత్ గ్రామ్ జి" చట్టాన్ని రద్దు చేయాలి అని పేర్కొన్నారు.సందర్భంగా ఈ నెల 10, తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద, జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం" అమలు చేయబడ్డది. పోరాడి సాధించుకున్న వందరోజుల పనిని ఈరోజు కేంద్రంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్, జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10, శాతం నుండి,40 శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం రు ద్ధాలని,కేంద్ర ప్రభుత్వం ఇదే అదునుగా భావించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది. ఈ కుట్రలు తిప్పి కొట్టడానికి ఈ నెల ఆగస్టు 10, తేదీన సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన జైల్ భరో కార్యక్రమానికి పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ ,కూలీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు బూరుగుపల్లి గ్రామ,మహిళలు పాల్గొన్నారు.

కోనరావుపేటలో ఘనంగా అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

ప్రభాతవార్త, కోనరావుపేట:



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టడం వల్ల జీవితాంతం అవసరమైన వ్యాధినిరోధక శక్తి లభిస్తుందని హెల్త్ సూపర్వైజర్ గంగలక్షి ్మ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని 2వ సెంటర్లో గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరామ్ అధ్యక్షతన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గంగలక్షి ్మ మాట్లాడుతూ.. ముర్రుపాలు బిడ్డకు తొలి టీకాగా పనిచేస్తాయని చెప్పారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత నుండి అనుబంధ పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. అనంతరం ఆరు నెలలు నిండిన చిన్నారులకు ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జినుక రేవతి, వార్డు సభ్యులు, హెల్త్ సూపర్వైజర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు నర్మద, పద్మ, అరుణలతో పాటు ఆయాలు, ఆశా కార్యకర్తలు, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి చిరునామా కేసీఆర్

బోయిన్‌పల్లి మండలంలో కాళేశ్వరం నీళ్లకు స్వాగతంపలికిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త):



బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ మర్ల పేట బ్రిడ్జి వద్ద నుండి మిడ్ మానేరుకు కాళేశ్వరం నీళ్ల పరవళ్ళు తొక్కుతూ వెళుతున్న సందర్భంగా మర్ల పేట బ్రిడ్జి వద్ద మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పూలు చల్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ తీసుకున్న గొప్ప నిర్ణయం కాళేశ్వరం ప్రాజెక్టు అని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని రైతన్నల పొలాలు సస్యశ్యామలం అయ్యాయని పేర్కొన్నారు. గొప్ప నిర్ణయంతో దార్శనికతతో కేసీఆర్ ఆనాడు రైతుల కోసం నిర్మించిన ప్రాజెక్టును అధికార పార్టీ నాయకులు తెలిసి తెలియనట్లు మాట్లాడడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కలలు నిజం చేసి ప్రజల హక్కుల కోసం రైతుల కు సమస్యలు లేకుండా నీరు అందించడమే లక్ష ్యంగా ఎంతో గాను కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ప్రాజెక్టులను విమర్శించే హక్కు ఎవరికీ లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్ పార్టీ నేతలు గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, రవీందర్, బోయిని రాజు, ముద్దం రవీందర్,కన్నం సాగర్ , కమల్ గౌడ్, మల్లారం చందు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



నేడు రుద్రంగిలో మంత్రి పర్యటన

రుద్రంగి,ప్రభాతవార్త:

కార్మిక,ఉపాధిశిక్షణ, కర్మగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో పర్యటించనున్నారు.రూ.46 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనుల భూమిపూజ, ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరు కాబడిన సీసీ రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఆయన వెంట ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ రానున్నారు.

విలాసాగర్-ఘర్షకుర్తి రహదారిపై నీరు పయాణికులకు తీవ్ర ఇబ్బందులు

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త):



బోయిన్ పల్లి మండలం విలాసాగర్ గ్రామం,కరీంనగర్ జిల్లా ఘర్షకుర్తి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,రహదారిపై నీరు నిలవడంతో ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడి ప్రమాదాల భయం నెలకొంది,



కరీంనగర్ జిల్లా ఘర్షకుర్తి గ్రామ ప్రజలు జిల్లా కేంద్రం సిరిసిల్లకు వెళ్లేందుకు ఆచంపెల్లి మీదుగా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.ఈ సమస్యను రాజన్న సిరిసిల్ల జిల్లా విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించి,శాశ్వత పరిష్కారం కోసం రహదారి మరమ్మతులు,నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ప్రభాతవార్త , కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నిధులు రూ. 2 లక్షల వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం సిసి రోడ్ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. బైపాస్ రోడ్డులో గుంతల మయమై వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. రోడ్డు పూర్తయితే ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా మారడంతో పాటు వర్షాకాలంలో భక్తులకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జింక రేవతి మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు పీవీకే ఓసీ డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయింపు

కార్మిక శ్రేణులవిజయోత్సవం

ఐఎన్టీయూసీ ఆర్ జి త్రి ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ మనుగడకు, వేలాది మంది కార్మికుల ఉద్యోగ భద్రతకు అత్యంత కీలకమైన మణుగూరు పీవీకే ఓసీ డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను ప్రైవేట్ వాణిజ్య వేలంపాట పరిధి నుండి పూర్తిగా తొలగించి, నేరుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (సింగరేణి) సంస్థకే కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవడం పట్ల ఆర్ జి త్రి ఏరియా కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. సుమారు 180 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు కలిగి ఉండి, ఏడాదికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థం గల ఈ భారీ బ్లాక్ ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లకుండా సింగరేణి దగ్గరే ఉండడం వల్ల యావత్ సింగరేణి ప్రాంతానికి, ముఖ్యంగా మణుగూరు ఏరియా సామాజిక, ఆర్థిక వృద్ధికి మరియు కార్మికుల భవిష్యత్తుకు బలమైన భరోసా లభించిందని ఆయన పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక విజయం వెనుక ఐఎన్టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జనక్ ప్రసాద్ సమర్థవంతమైన నాయకత్వం, సమయస్ఫూర్తి ఉన్నాయని కోట రవీందర్ రెడ్డి కొనియాడారు. జనక్ ప్రసాద్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ని స్వయంగా కలిసి ఈ బ్లాక్ యొక్క ప్రాముఖ్యతను మరియు సింగరేణికి దీని అవసరాన్ని తగిన ఆధారాలతో వివరించడం వల్లే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని గుర్తుచేశారు. ఈ నిర్ణయ సాధన కోసం ఆగస్టు 1వ తేదీన ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఉధృతంగా చేపట్టిన భారీ నిరసన ప్రదర్శనలు, సంఘటిత పోరాటాలే కేంద్రంపై ఒత్తిడి తెచ్చాయని, గతంలో ఖితాడిచేర్ల 2ఖి బొగ్గు బ్లాక్‌ను సాధించుకున్న వ్యూహాత్మక అనుభవం కూడా ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి ఎంతగానో ఉపయోపడిందని ఆయన వివరించారు.ఈ అద్భుతమైన మైలురాయిని సాధించేందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, చొరవ చూపిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, ముందుండి నడిపించిన డాక్టర్ బి.జనక్ ప్రసాద్ కు మరియు యాజమాన్య ఒత్తిళ్లను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని విజయం ఖాయం చేసిన ప్రతి ఒక్క సింగరేణి బొగ్గు గని కార్మికుడికి కోట రవీందర్ రెడ్డి ఐఎన్టీయూసీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి సంస్థను పరిరక్షి ం చుకోవడానికి, కార్మికుల న్యాయమైన హక్కుల కోసం మరియు వారి సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచి తన పోరా టాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

సింగరేణిలో ఓవర్ మ్యాన్ ప్రమోషన్ల కోసం మూడు రోజుల నిరాహార దీక్ష

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో పెండింగ్ లో ఉన్న బ్యాకేటెడ్ ఓవర్మ్యాన్ ప్రమోషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత ఉద్యోగులు ఈనెల 5, 6, 7 తేదీల్లో కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మూడు రోజుల నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు జెఎంఈటిలు ప్రకటించారు ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే యాజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘం ద్వారా పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ, ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని బాధిత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నిరాహార దీక్ష కార్య క్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అదేవిధంగా సింగరేణిలోని అన్ని ఏరియాల మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు నిరాహార దీక్షకు హాజరై తమ పోరాటానికి సంఘీభావం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు. బ్యాకేటెడ్ ఓవర్మ్యాన్ ప్రమోషన్లను అమలు చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని బాధిత ఉద్యోగులు స్పష్టం చేశారు.

రత్నాపూర్ టు రామగిరి ఖిల్లా రోడ్డు పనులకు మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ సిగ్నల్

-కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, పాలకవర్గం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ టు రామగిరి ఖిల్లా రోడ్డు అభివృద్ధి పనులకు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమవారం రత్నాపూర్ గ్రామంలో రోడ్డు కు నిధులు మంజూరు చేయాలనీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు విజ్ఞప్తి మేరకు త్వరగతినా నిధులు మంజూరు చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రత్నాపూర్ రామగిరి ఖిల్లా రోడ్డును ఆయన పరిశీలించారు. గ్రామంలో రోడ్డు వెడల్పు త్వరగతినా చేయాలనీ ఆయన సూచించారు. రామగిరి ఖిల్లా ప్రాంతం పర్యాటక కేంద్రంగా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా రోడ్డు ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పబ్బ స్రవంతివెంకటేష్, జక్కుల పద్మ చందన్, కెక్కర్ల ఉషఅశోక్, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణిరమేష్, కండె లక్ష్మిగట్టయ్య, కండె సాహితీపోశం, కలవేన రవి, సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ స్థానిక నాయకులు సందవేన కుమార్, కండె కిష్టయ్య, పబ్బ మొగిలి, బాద్రపు రంగయ్య, బొంగురాల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యసన విముక్తి కార్యక్రమం

కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఖివ్యసన విముక్తిఖి కార్యక్రమం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా కలెక్టర్ రైతులను సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు,సమాజంలో పెరుగుతున్న వ్యసనాల బారి నుండి ప్రజలను,ముఖ్యంగా యువతను కాపాడుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ వేడుకలకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 140 మందికి పైగా అధికారులు సిబ్బంది హాజరయ్యారు.ఒకవైపు సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురలవాట్లకు వ్యతిరేకంగా ఖివ్యసన విముక్తిఖి ప్రతిజ్ఞ చేస్తూనే,మరోవైపు తోటి అధికారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించేలా రక్షాబంధన్ పండుగను కోలాహలంగా జరుపుకున్నారు.మహిళా అధికారులు తమ సహచర అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఒకే వేదికపై ఇటు సామాజిక చైతన్యాన్ని రగిలించే వ్యసన విముక్తి పిలుపు,అటు సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించే రక్షాబంధన్ వేడుకలు జరగడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.అధికారులందరి చొరవతో ఈ కార్యక్రమం ఎంతగానో విజయవంతమై, జిల్లా యంత్రాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత రెవెన్యూ అధికారి ఓంశాంతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



మృతుడు కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మిత్ర బృందం ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ఖాతాలో రూ.60, వేలు జమ

రామగిరి ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగాని కిరణ్ కుటుంబానికి రూ.60,000/వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈసంపెల్లి కుమార్ మరియు వారి మిత్ర బృందం సోమవారం అందజేశారు. మిత్రుల సహకారంతో సేకరించిన ఈ మొత్తాన్ని బాధిత కుటుంబం పేరుపై పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి, పాస్‌బుక్‌ను కిరణ్ భార్య అనూష, అన్న కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, మైలగాని కిరణ్ చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శప్రామని అన్నారు. వారి కుటుంబానికి అండగా నిలిచిన ఈసంపెల్లి కుమార్ మరియు వారి మిత్ర బృందం చేసిన ఈ సహాయం మానవత్వానికి నిదర్శనమని,కొనియాడారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, కొట్టే స్వామి, కనిగంటి నాగరాజు, కొప్పుల రాము, మెట్టు అనిల్, మైలగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యవంతమైన జీవితానికి మార్గం

మంథని రూరల్ ప్రభాతవార్త:

మహిళలు బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమతుల్యతాహారాన్ని తీసుకోవడంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని ఎన్జీవో సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ సూపర్వైజర్లు దేవళ్ల మమత, వేల్పుల వనిత అన్నారు. సోమవారం మంథని మండలం గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా సమతుల్యత పాటించే విధంగా ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని దీనితో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చు అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం మహిళలకు తప్పనిసరి అని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. విద్యార్థినిలు చిన్నప్పటినుండే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపే విధంగా పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యాయామం చిన్నతనం నుండి బాలికలు అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నతనం నుండి ఆరోగ్యాన్ని ఉంటేనే బాలికలు వివాహమైన తర్వాత ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలికలు మహిళలు ఆరోగ్యానికి నిరక్ష్యం చేయకుండా ప్రతిరోజు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని శివలీల, ఉపాధ్యాయులు విజయలక్షి ్మ సంగీత, భూమయ్య, నరేందర్, స్వామి సతీష్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల సాధికారత బాలల సంక్షేమమే లక్ష్యం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలోని నామపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ అధ్యక్షతన మహిళ , బాలల గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, మహిళల సమస్యల పరిష్కారం, పిల్లల హక్కుల పరిరక్షణ, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు మహిళ, బాలల గ్రామసభ ఒక ప్రత్యేక వేదికగా పనిచేస్తుందన్నారు. విద్య, ఆరోగ్యం, రక్షణతో పాటు బాలల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, ఆటస్థలాలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలపై చర్చించారు. అలాగే పిల్లల భద్రత కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల లావణ్య, ఏఈఓ అక్షయ్, వార్డు సభ్యులు ఆడెపు శ్రీనివాస్, కొడిమ్యాల అర్చన, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు దేవేంద్రమణి, రాధామణి, చంద్రకళ, ఆశా వర్కర్ స్వప్నతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

-తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు

గొల్లపల్లి, ఆగస్టు 3 (ప్రభాతవార్త):



అమృతతుల్యమైన తల్లిపాల విలువను ప్రతి తల్లి తెలుసుకుని, ప్రతి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని గ్రామ సర్పంచులు పిలుపునిచ్చారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ సెక్టార్ పరిధిలోని రాఘవపట్నం, భీమ్రాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డకు మొదటి టీకా తల్లిపాలేనని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు.అనంతరం చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, భీమ్రాజుపల్లి సర్పంచ్ కోలగాని శ్రీలత, ఉపసర్పంచ్ బొమ్మన రాజమ్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్ జ్యోతి, టీచర్లు రాజ సులోచన, ఎస్. రమాదేవి, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశా వర్కర్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విద్యాభివృద్ధికి చేయూతనందించడం అభినందనీయం

గొల్లపల్లి, ఆగస్టు 3 (ప్రభాతవార్త):



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామానికి చెందిన దాత చిత్తారి రాజమల్లయ్య ఆకాంక్షించారు.గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ పీడీ గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సుమారు రూ.5 వేల విలువైన నోటు పుస్తకాలు, హోంవర్క్ డైరీలు, స్క్రిప్ట్ ప్రింట్ నోట్‌బుక్స్, టేబుల్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజమల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్యే పునాదిగా నిలుస్తుందని, ప్రతి విద్యార్థి విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చిత్తారి రాజమల్లయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి, విద్యార్థుల పట్ల ఆయన చూపుతున్న సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశ అంజలి గంగాధర్, ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు, వార్డు సభ్యుడు నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల మృతి అత్యంత విషాదకరం

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..

ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతూ సమీకృత బాలుర వసతి గృహంలో ఉంటున్న ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందడం అత్యంత విషాదకరమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.సోమవారం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మృత విద్యార్థుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఘటనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మల్యాలలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విరామ సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా పాఠశాల ఆవరణ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. కొంతసేపటి తర్వాత వారు పాఠశాలకు తిరిగి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు గాలింపు చర్యలు చేపట్టారని చెప్పారు.గాలింపు సందర్భంగా పాఠశాల, హాస్టల్‌కు సమీపంలోని కొత్తకుంట వద్ద విద్యార్థుల దుస్తులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు. అనంతరం పోలీసు శాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో కలిసి కుంటలో గాలింపు చేపట్టగా, దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, సంఘటనకు దారితీసిన పరిస్థితులను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. విచారణలో ఎవరి నిరక్ష్యం ఉన్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, విచారణలో విధుల్లో నిరక్ష్యం తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, డి ఈ ఓ రాము, ఇతర అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

గ్రామాభివృద్ధికి గ్రామసభలో కీలక నిర్ణయాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలోని ఏడుమోటలపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మేక శ్రీవాణి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.గ్రామంలోని రహదారులు, తాగునీటి వసతులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు విద్యా సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చెత్త నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. గ్రామసభలో గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలు, సూచనలు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలోని నామపూర్ గ్రామంలో సోమవారం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శిశువులకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువుల ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెంపునకు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్, పంచాయతీ కార్యదర్శి చింతల లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు దప్పు చంద్రకళ, చాడ దేవేంద్రమణి, ముదుగంటి రాధా, ఏఎన్ఎం చంద్రకళ , గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ రంగులపై రాజకీయ రగడ

ముస్తాబాద్‌లో భగ్గుమంటున్న పంచాయతీ వివాదం

ప్రభుత్వ భవనమా రాజకీయ రంగస్థలం మా?

ముస్తాబాద్ ప్రభాత వార్త:ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ భవనానికి రంగులు వేయడములో సోమవారం బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య గొడవ తారస్థాయికి చేరింది.రాత్రికి రాత్రే గ్రామ పంచాయతీ భవన బోర్డుకు ఒక పార్టీ కలర్ వేస్తే తుడుపుపేసి మరొక పార్టీ కలర్ వేయడంలో గొడవలు జరిగాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జ్యోతి సంఘటన స్థలానికి గొడవ సర్దుమణిగింది.పోలీసులు భారీ బందోబస్తుతో గ్రామపంచాయతీ భవనం చుట్టూ పహరా కాస్తున్నారు.



రామగిరిఖిల్లాను పారిశ్రామిక కేంద్రంగా..పర్యాటకకేంద్రంగా మారుస్తా

■స్థానిక యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి, పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

■రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రామగిరి ప్రభాతవార్త



చారిత్రక ప్రాధాన్యం కలిగిన రామగిరి ఖిల్లా ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగానే కాకుండా ప్రముఖ పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులు, అభివృద్ధి కార్యక్రమాలే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని మేడిపల్లిరామగిరి ఖిల్లా శివారులో భూసేకరణ పూర్తి అయిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక పార్కును మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత ఫ్యాక్టరీ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఆధ్వర్యంలో భూసేకరణ చేయడం జరిగిందని, పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రామగిరి ప్రాంతం చారిత్రక వారసత్వాన్ని కలిగి ఉండటంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి కూడా అనుకూలంగా ఉందని మంత్రి తెలిపారు. ఖిల్లా ప్రాంతాన్ని పర్యాటక రంగంతో అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు. రాష్ట్రానికి నాణ్యమైన పెట్టుబడులను ఆకర్షించడం, కొత్త పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతుల కల్పనలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటుతో రామగిరి ప్రాంతం అభివృద్ధి దిశగా కీలక అడుగు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కాసపోయిన సురేష్, తహసీల్దార్ పర్నంది సుమన్, డిఎల్ పిఓ మారుపట్ల కొమురయ్య, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఎంపీఓ మోతె సమ్మిరెడ్డి, సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎంపిపిలు కోలేటి మారుతీ, తోట చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బుద్దార్తి బుచ్చయ్య, ఆరెల్లి కొమురయ్య గౌడ్, సర్పంచులు వనం రామచంద్రరావు,రంగు సత్యనారాయణ గౌడ్,జక్కుల దామోదర్ రావు,కండె పోశం బత్తుల రమేష్, పబ్బ రాజమొగిళి,తన్నీరు ప్రదీప్, బోగే సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పరిష్కారం అందించాలి

●కమిషనరేట్‌లో వినతులు స్వీకరించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

ప్రజల సమస్యలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత పరిష్కారం



అందించడమే పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు తగిన న్యాయం చేయడం పోలీసు శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని కమిషనర్ కోరారు. ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు రామగుండం పోలీసు శాఖ ఎల్లవేళలా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి

◗ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువు లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్‌డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు.ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు.18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 89.38 శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా ఏ ఎస్ డి లిస్టు తయారు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, ఆర్డీఓ.లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, డీటీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

అన్నప్రసాద సత్రంలో ఈవో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అన్నప్రసాద సత్రంలో భక్తులకు ఉచితంగా అందిస్తున్న అన్నప్రసాద సేవలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సత్రంలో నిల్వ ఉంచిన బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర ఆహార సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే వంటశాలను సందర్శించి, వంటకు వినియోగిస్తున్న బండలు, స్టవ్‌లు, వంట పాత్రలు, ఇతర సామాగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అన్నప్రసాద సత్రంలో భోజనం చేస్తున్న భక్తులకు ఈవో స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, ఆహార నాణ్యత, రుచి, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, పాత్రలు శుభ్రం చేసే సిబ్బందితో మాట్లాడి ప్రతి పాత్రను పరిశుభ్రంగా కడగాలని, వంట శాల పరిసరాల్లో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. సత్రంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఈవో, అన్నప్రసాద పర్యవేక్షకులు ఒన్నారం భాస్కర్‌తోపాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన అన్నప్రసాదాన్ని అందించడం దేవస్థానం ప్రధాన బాధ్యతని పేర్కొన్న ఈవో ఎల్.రమాదేవి, అన్నప్రసాద సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రైతు సంక్షేమంపై దూరదృష్టి కలిగిన నాయకుడు కేసీఆర్

●కేసీఆర్ వల్లే వరద కాలువలోకి జలాలు

●ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



రైతు సంక్షేమం పట్ల దూరదృష్టి కలిగిన నాయకుడు కేసీఆర్ అని,మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఫలితంగానే నేడు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్ ద్వారా వరద కాలువలోకి గోదావరి జలాలు చేరుతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వ కుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని రాజేశ్వరరావుపేట రివర్స్ పంప్ హౌస్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కార్యకర్తలతో కలిసి సోమవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..గత రెండు రోజులుగా ఎల్లంపల్లి నుంచి రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్ ద్వారా సుమారు అర టీఎంసీ నీటిని వరద కాలువలోకి విడుదల చేశారని,ఈ నీటితో ఇప్పటివరకు బీడుగా ఉన్న వేలాది ఎకరాల భూములు సాగుకు అనుకూలంగా మారి సస్యశ్యామలంగా మారనున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీరు అందించాలనే మహత్తర లక్ష్యంతో కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారని,ఒకప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతుండగా,వాటిని సద్వినియోగం చేసేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ చూపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ప్రస్తుతం వరద కాలువలోకి నీరు చేరడం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత దూరదృష్టితో నిర్మించబడిందో మరోసారి స్పష్టమైందని,బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లు,కాలువలు నీటితో కళకళలాడుతూ రైతులు రెండు మూడు పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జగిత్యాల,కోరుట్ల, మెట్పల్లి ప్రాంతాలతో పాటు వరద కాలువ ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని,భూగర్భ జలాలు పెరిగి రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపాయని, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ఫలితాలు రానున్న తరాలకు కూడా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొని, కాళేశ్వరం జలాలకు పుష్పాభిషేకం నిర్వహించారు .

పెద్దమ్మతల్లికి అరకిలో వెండి కిరీటం బహుకరణ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

స్థానిక రంగనాయకుల గుట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో కే.శే. రావనవేణి మురళి (ఎస్.టీ.ఓ) జ్ఞాపకార్థం వారి సతీమణి విమల, కుమారులు సాయిరాం, వంశీలు



అమ్మవారికి అరకిలో వెండి కిరీటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదమంత్రాల నడుమ అమ్మవారికి కిరీటాన్ని అలంకరించారు. అనంతరం కిరీట దాతలను ఆలయ కమిటీ, ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన పోచమ్మ తల్లికి, 6వ తేదీన శ్రీ పెద్దమ్మతల్లికి అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించనున్నట్లు, పుర ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ముదిరాజ్ సంఘం సభ్యులు గుడ్డేలుగుల సమ్మయ్య, పోచయ్య, గోస్కుల సమ్మయ్య, వెంకన్న, కొలిపాక సమ్మయ్య, మౌటం శ్రీనివాస్, పిల్లి సమ్మయ్య, భూమ్ సాయి కృష్ణ, రావనవేణి రాజేశం, రమేష్, భాస్కర్, బుర్రి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

-- ప్రజావాణిలో కౌన్సిలర్ లావణ్య వినతి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

మున్సిపల్ పరిధిలో నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూంలను తమ వార్డులోని సొంత ఇల్లు లేని అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు కేటాయించాలని 26 వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య వినతి పత్రం అందచేశారు. సోమవారం హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు మున్సిపల్ కమిషనర్ కు వార్డులో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న పలువురు పేర్లతో కూడిన దరఖాస్తును ప్రజావాణిలో అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ వార్డు లో 45 మంది గత ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకోగా అందులో 20 కుటుంబాలకు చెందిన వారు అద్దె ఇండ్లలో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. గతంలో భూములు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నుండి సూచిస్తుందని, కొంత మందిని తొలగించే ప్రయత్నం చేయడం తగదన్నారు. తాతలు, ముత్తాతల నుండి ఉన్న భూములు, ఇండ్లను అర్హులైన లబ్ధిదారుల పై సొంతంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని పేర్కొనడం తగదన్నారు. వార్డులో వార్డు సభలు నిర్వహించడంతో పాటు అధికారులు స్వయంగా దరఖాస్తుదారుల ఇండ్లల్లోకి వచ్చి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో సభ నిర్వహించి ప్రజల్లో అర్హులను నిర్ధారించాలని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అన్నారు. తాము పేర్కొన్న దరఖాస్తుదారులకు ఎలాంటి ఇండ్లు, స్థలాలు లేవని, ఇందుకోసం వార్డు సభ నిర్వహించాలని, ప్రజల సమక్షంలో దర్యాప్తు చేపట్టాలని కోరారు. 26 వార్డులో ఇండ్లు స్వంతంగా ఉంటే మున్సిపల్ లో ఇల్లు, నల్ల పన్నులు చెల్లించే పేర్లు మున్సిపల్ సిబ్బంది ఆధీనం లో ఉంటాయని, కనీసం ఆ కుటుంబాల పేర్ల మీద ఎక్కడైనా విద్యుత్ బిల్లులు చెల్లించిన ఎంపికలో పేరును తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కూడా ఎలాంటి సెంట్ భూములు లేవని, రాష్ట్రంలో, దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఎలాంటి భూములు, ఇండ్లు, ఆస్తులు లేవని, వీరి పేర్ల పై అఫిడవిట్ ఇవ్వడమే కాకుండా వారి పేర్లపై ఏమైనా ఉంటే స్వాధీనం చేసుకోవాలని వినతి చేయడం జరిగింది. తను వార్డు ప్రజల మన్ననతో 4 సార్లు ఒకే వార్డు నుండి వార్డు సభ్యులుగా కౌన్సిలర్ గా గెలుపొందామని, నిజమైన అర్హులు ఇండ్లు కోల్పోవద్దని అన్నారు. తాము ఇచ్చిన వినతి పై స్పందించకుండా ఉండి, అర్హులకు ఇండ్లు రాకపోతే లబ్ధిదారుల ముందే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తామని అన్నారు.



రెవిన్యూ, మున్సిపల్ అధికారులు వార్డులో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని విచారణ చేపట్టాలని కోరారు. ఇంతేకాకుండా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, చైర్ పర్సన్ రొంటాల సుహాసిని లకు వినతి పత్రంలను అందచేశారు.

ఘనంగా బోనాల జాతర

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో బోనాల మహోత్సవాలు సోమవారం విద్యార్థుల అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఒక పండుగ వాతావరణం నెలకొనేలా అందంగా అలంకరింపజేశారు. మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...



అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరి సంపదలు, విద్యా ప్రగతి, వ్యవసాయాభివృద్ధి, దేశాభివృద్ధితో ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన మహంకాళి అమ్మవారి బోనాల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బోనాల పండుగ కేవలం ఒక ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతి, ఐక్యత, భక్తి, సామాజిక సమైక్యతను చాటిచెప్పే మహోత్సవమని అన్నారు. ఇటువంటి సంప్రదాయ పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత తమ సంస్కృతిని గౌరవించి పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అమ్మవారి అనుగ్రహంతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు. తదనంతరం గత నెలలో నిర్వహించినటువంటి హౌస్ ఎలక్షన్స్ లో గెలుపొందినటువంటి కెప్టెన్, వైస్ కెప్టెన్ లను సన్మానించారు. అలాగే ఎఫ్ఏ - 1 పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారిని ఘనంగా సత్కరించారు. తదనంతరం జరిగినటువంటి సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు పోతరాజులు, నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా వాసాల శ్రీనివాస్ నియామకం!!

!పార్టీని బలోపేతం చేస్తా నూతన అధ్యక్షుడు

కమలాపూర్: ప్రభాత వార్త

కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భీంపల్లి గ్రామానికి చెందిన వాసాల శ్రీనివాస్‌ను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈరోజు నుండే అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కుమార్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి సిఫారసుల మేరకు ఈ నియామకం జరిగింది. వాసాల శ్రీనివాస్ గతంలో ఎన్ఎస్‌యూఐలో జిల్లా స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీకి సేవలు అందించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భీంపల్లి గ్రామ సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. యువ నాయకుడిగా మంచి పేరు ఉన్న శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్‌కు అత్యంత సన్నిహితుడిగా పార్టీ వర్గాల్లో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి, డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి కి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నమ్మకంగా నిర్వర్తిస్తా. మండలంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తా. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని గ్రామ స్థాయి నుండి బలంగా నిర్మిస్తా" అని ఆయన అన్నారు.

పంచాయతి రహదారుల ఆక్రమణ

-- అనుమతులు లేకుండానే రియల్ దందా...

-- 6 మాసాలుగా ఆ పంచాయతిలో ఇష్టారాజ్యం...

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి 6 మాసాలు పూర్తి అయినప్పటికి ఆ గ్రామ పంచాయతి పరిధిలో అభివృద్ధి పనులకు ఇంతవరకు నోచుకోలేదు. పంచాయతి పాలకవర్గంలో 2 గ్రూపులుగా విడిపోయి అధిపత్య పోరుతోనే ఒక వర్గం పై మరోక వర్గం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తులు చేసుకున్న వైనం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయితీలో చోటుచేసుకున్నాయి.



పంచాయతీ పోరులో పాలకవర్గ గ్రూపులు ఉండగా గ్రామంలోని కొంత మంది భూ దందా నిర్వహించేవారు ఒకరు అయితే... పంచాయతి అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ దందా నిర్వహిస్తూ, సిమెంట్ పోల్స్, కర్ర కొయ్యలు పంచాయతి రహదారులను ఆక్రమించుకోని ఇష్టారాజ్యంగా కొలతలు వేసుకుంటూ 8 లక్షలకు ఒక ప్లాటు అమ్ముకుంటున్నారు. గ్రామపంచాయతి లోని సిసి రోడ్లకు ఇరువైపులా పంచాయతీరాజ్ చట్టం ప్రకారంగా అటువైపు 5 ఫీట్లు... ఇటువైపు 5 ఫీట్లు వదిలి పెట్టి పర్మిషన్ తీసుకోని నిర్మాణాలు చేపట్టాలి. అలాంటిది గ్రామంలో పర్మిషన్లు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గ్రామంలోని 1వ వార్డులో భూ దందాలు నిర్వహించే ఒక వ్యక్తి ఏకంగా పంచాయతి రహదారినే ఆక్రమించుకున్న సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. 1వ వార్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపాన గ్రామ పంచాయతి అనుమతులు లేకుండా, నాలా కన్వేన్షన్ అనుమతులు లేకుండా 8 లక్షలకు ఒక ప్లాటు అమ్ముకుంటున్నారు. గ్రామంలో గడిచిన 6 మాసాల కాలంలో పంచాయితీ రాజ్ శాఖ నిబంధనకు తూట్లు పొడుస్తూ ఇష్టారాజ్యంగా పంచాయతి సిసి రోడ్లను ఆనుకోని నిర్మాణాలు జరుగుతున్న గ్రామ పంచాయతి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామంలో ప్రజలు సర్వత్రా నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అనేక వార్డులలో సిసి రోడ్ల పై ప్రహరి గోడల నిర్మాణాలు చేపట్టడం, మెట్లు కట్టడం, ర్యాంపులు చేపట్టే నిర్మాణాల పట్ల గ్రామంలోని అనేక వర్గాల ప్రజలు గ్రామంలో డబ్బులు ఉన్న వారికి ఒక న్యాయం, డబ్బులు లేని వారికి ఒక న్యాయమా... అంటూ పంచాయతి అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో పంచాయతి రోడ్ల ఆక్రమణాలపై జిల్లా పంచాయతిరాజ్ అధికారి, మండల అభివృద్ధి అధికారి తక్షణమే విచారణ జరిపి రానున్న భవిష్యత్తు తరాల కోసం మేజర్ గ్రామపంచాయతి పరిధిలో నిబంధనల ప్రకారం వెడల్పు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెల్పూర్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

వినాకనగర్ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా దారి మైసమ్మకు ప్రత్యేక పూజలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర దారి మైసమ్మ ఆలయం వద్ద ఆదివారం వినాయక నగర్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి దారి మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాలు సురక్షి తంగా నడవాలని ప్రమాదాలు జరగకుండా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అమ్మవారిని వేడుకున్నారు. అలాగే వినాయక నగర్ కుటుంబ సభ్యులు అతి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా భక్తిపూర్వక వాతావరణంలో దారిమైసమ్మకు పూజలు వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సంప్రదాయ వేడుకను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుపతి రెడ్డి గూడూరి మల్లారెడ్డి రంగు సత్యనారాయణ గుండ సదానందం బజ్జూరి శ్రీనివాస్ యాళ్ల శ్రీనివాస్ రెడ్డి నాంపల్లి ప్రకాష్ తనుగుల రామారావు భైరం భాస్కర్ అంబాల శ్రీరామ్ కందికట్ల శ్రీనివాస్ విజయ గిరి నాగార్జున రంగు ప్రవీణ్ క్యాతం ప్రకాష్ పెండెం అవినాష్ తడంరమేష్ బుర్ర మల్లికార్జున్ అంబాల రఘు ప్రవీణ్ బబ్బులు బన్నీ తదితరులు పాల్గొన్నారు.



పాతబకాయిలు చెల్లించలేదని స్టాటర్ ఉడతీత

రూ.1లక్ష 29వేలు బిల్లు చెల్లించడం పట్ల అధికారుల నిరక్ష్యం
ఎంబీ రికార్డయిన పైసలు ఇవ్వడంలేదని ఆవేదన
మరిమడ్లలో ఘటన

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



గ్రామంలో ప్రజలకు మంచినీటి అందించేందుకు వేసిన బోరుమోటారు బిల్లులను చెల్లించడం లేదని మాజీ సర్పంచ్ తనయుడు జింక శ్రీనివాస్ బోరుమోటారు స్టాటర్‌ను తొలగించారు. ఈఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం తమ అమ్మ జింక పోశవ్వ సర్పంచ్‌గా విధులు నిర్వర్తించగా అప్పుడు గ్రామాభివృద్ధి, గ్రామస్తులకు నీటి సౌకర్యార్థం 27బోరు మోటర్లను వేశామన్నారు. అందుకుగాను అప్పటి అధికారులు బిల్లు చెల్లించడం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంబీ రికార్డులను అలస్యంగా నమోదు చేశారని తెలిపారు. అయితే అప్పటికే పదవి కాలం ముగియగా కొత్త సర్పంచ్, పాలకవర్గంను ఎన్నుకున్నారన్నారు. అధికారులు ఎంబీ రికార్డు చేసిన పైసలు గ్రామపంచాయతీ ఖాతాలో జమయ్యాయని, రూ.1లక్ష 89వేలకు గాను రూ.60వేలు చెల్లించారని తెలిపారు. మిగితా రూ.1లక్ష 29వేలు బకాయి ఉండగా ప్రస్తుత సర్పంచ్‌ని, మండల అధికారుల చూట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గతంలో బకాయిలు ఇప్పుడు ఎలా చెల్లిస్తామని చెపుతున్నారని శ్రీనివాస్ వాపోయారు. తన కుటుంబం దీన స్థితిలో ఉందని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని అందుకే చేసేదేమి లేక గ్రామ బస్టాండ్ ఆవరణలో 5వ వార్డుకు వెళ్లే త్రాగు నీటి బోరుమోటారు స్టాటర్‌ను ఉడదీసుకుని వెళ్లానని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతీ కార్యాలయం నుండే వచ్చే బకాయిలను చెల్లించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ
చందుర్తి,ప్రభాతవార్త :



తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని.పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బిడ్డపుట్టిన వెంటనే మొదటి ముర్రిపాలు పట్టించాలన్నారు .ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. ముర్రు పాలు ఎట్టి పరిస్థితుల్లో నిరక్ష్యం చేయకుండా పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల లోపు బాలింతల బిడ్డకు తల్లిపాలు ఎలా ఇవ్వాలి బిడ్డ పాలు తాగుతూ ఉన్నంత సేపు ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరాజు హై స్కూల్ హెచ్ఎం రజిత, అంగన్వాడీ టీచర్ పుష్పలత, తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

సర్పంచ్ అరవింద్



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

తల్లిపాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ జలగం అరవిందరావు సూచించారు. సోమవారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామపంచాయతీ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరవిందరావు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం బాలింతలు గర్భిణీలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ముర్రు పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

సర్పంచ్ నాగభూషణం
కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ముర్రు పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ అప్పాల నాగభూషణం సూచించారు. సోమవారం కోనరావుపేట మండలం నాగారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో భాగంగా అన్న ప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం బాలింతలు గర్భిణీలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్, తల్లులు పాల్గొన్నారు.

ఫీజుల బకాయి బిజెపి లడాయి.. కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలోని వివిధ కళాశాలలో బీజేవైఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, కోరుట్ల మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్రంలో 15 వేల కోట్లు ఫీజు బకాయిలు స్కాలర్షిప్లు విడుదల చేయకుండా 40 లక్షల మంది విద్యార్థులను అగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈరోజు కోరుట్ల పట్టణంలోని కళాశాలలకు వెళ్లి విద్యార్థుల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటన్నే విడుదల చేయాలని వినతి పత్రాలు తీసుకున్నారు. విద్యార్థుల నుండి తీసుకోబడిన వినతి పత్రాలతో రేపు ఆర్డీఓ ర్యాలీ గా వెళ్ళి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్ ,పట్టణ ప్రధాన, కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్ మ్యకల గణేష్ , ఉపాధ్యక్షులు కైరంకొండ రాజ గంగాధర్, కార్యదర్శులు చెట్పల్లి ఓం ప్రకాష్, చిట్యాల రాజేంద్రకుమార్, బాల్క ప్రేమ్ సాగర్, బీజేవైఎం పట్టణ నాయకులు దామ శ్రావణ్ తైదల ప్రశాంత్ వాసం లోకేష్ కొండ నవీన్ కొక్కుల బలరాం ఆల్లె రాజేందర్ పందిళ్ళలోకేష్ గుద్దేటి మనోజ్ బైరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆలయ ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. దర్శనం ముగించుకొని వస్తున్న ఓ దివ్యాంగ భక్తిని పలకరించి, దర్శనం సక్రమంగా జరిగిందా, ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ఆరా తీశారు. భక్తులకు అందుతున్న సేవలపై ప్రత్యక్షంగా తెలుసుకొని అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఆలయంలోని కోడె టికెట్ కౌంటర్లు, దీపాలు వెలిగించే కౌంటర్లు, రెండు చెక్‌పోస్టులు తదితర ప్రాంతాలను పరిశీలించారు. కోడె టికెట్ల జారీ విధానాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టిన అనంతరం వాటి పెంకులు, చిన్న ముక్కలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల ఇతర భక్తుల కాళ్లకు గుచ్చుకొని గాయాలు, ఇన్‌ఫెక్షన్లు వచ్చ అవకాశం ఉందని ఈవో తెలిపారు. కొబ్బరి వ్యర్థాలను తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లలో వేయాలని భక్తులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. మొత్తం ఆలయ పరిసరాలను పర్యవేక్షించిన ఈవో రమాదేవి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

సామాజిక సేవలో ఎడపల్లి బాబు

అభాగ్యులకు అండగా నిలుస్తున్న వైనం
బోయిన్ పల్లి,(ప్రభాతవార్త):



బోయిన్‌పల్లి మండల కేంద్రంలో నిరంతరం అభాగ్యులకు అండగా ఎడపల్లి బాబు సామాజిక సేవకులు సామాజిక స్ఫూర్తితో ముందుకు వెళుతూ అందరిని ఆదుకుంటున్నారు. కష్టాలలో ఉన్న బోయిన్ పల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు నేనున్నానంటూ ముందుకు వచ్చి వారిని ఆదుకొని వారికి ఆర్థిక ఆసరాను అందిస్తూ సమాజంలో నిస్వార్థ చేసేవారు కూడా ఉంటారని తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నారు. నిరంతరం సామాజిక సేవ చేస్తూ పేదలకు అభాగ్యులకు అండగా నిలుస్తున్న బోయిన్‌పల్లి గ్రామ ముద్దుబిడ్డ ఎడపల్లి బాబు యువనాయకుల ను పలువురు మండల వాసులు వివిధ గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.ఇటీవల కాలంలో వివిధ అనారోగ్య కారణాల దృష్ట ఇబ్బందులకు గురవుతున్న ప్రతిఒక్కరిని ఆదుకొని నగదు సహాయం చేస్తున్న వారికి యువత,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తల్లి పాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :

తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మేడిపల్లి కేంద్రంతో పాటు మండలంలోని కొండాపూర్, గోవిందారం, మోత్కురావుపేట, పోరుమల్ల, మన్నెగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల ప్రాధాన్యంపై సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించడం, ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమాల్లో మండల ఎంపీడీఓ అంజుమ, మెడికల్ ఆఫీసర్ రమ, సర్పంచ్, ఉపసర్పంచ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షైని, సెక్రటరీ, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తల్లి పాలే పిల్లలకు శ్రేయస్కరం : జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:



ప్రపంచ తల్లి పాల వారోత్సవాల 2026 సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం ప్రతి శిశువుకు తల్లి పాలే తొలి ఆహారమని, అది ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని తెలియజేయడమేనని అన్నారు.పుట్టిన వెంటనే శిశువుకు తొలి గంటలోనే తల్లి పాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే సహజ గుణాలు ఉంటాయని తెలిపారు. ఆరు నెలల తరువాత తల్లి పాలతో పాటు పౌష్టికాహారం ప్రారంభించి, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.తల్లి పాలివ్వడం వల్ల శిశువుకు మాత్రమే కాకుండా తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని డాక్టర్ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రసవానంతర కోలుకోవడం వేగవంతం కావడంతో పాటు కొన్ని రకాల వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులు, సమాజం కూడా బాలింతలకు పూర్తి సహకారం అందించి తల్లి పాలివ్వడాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి,ప్రవీణ,డాక్టర్ నరేంద్ర, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. తల్లి పాలివ్వడం ప్రతి శిశువు హక్కు అని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది అత్యంత కీలకమని డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రత్యేక సత్సంగం

ప్రతిభావంతులకు ఘన సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో ఆషాఢ సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సత్సంగ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయాన్నే పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు, దివ్య అలంకరణలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు వరుస క్రమంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. భజనలు, ఆధ్యాత్మిక కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ సందర్భంగా విద్యారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు యువ ప్రతిభావంతులను ఘనంగా సన్మానించారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ కుమార్తె డాక్టర్ భోగ నిఖిల ఖిడాక్టర్ ఆఫ్ ఫార్మసీఖి పట్టా అందుకోవడంతో పాటు, పద్మశాలి సేవా సంఘం మాజీ కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమారుడు తాటిపాముల ఉద్దవ్ రాజ్ నేత జాతీయ స్థాయిలో నీట్ పరీక్షలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించి ఉచితంగా వైద్య విద్య సీటు పొందినందుకు గాను వారిని ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ప్రాంగణంలో పద్మశాలి సేవా సంఘం బాధ్యులు, ఆలయ అర్చకుల సమక్షంలో ప్రతిభావంతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారి భవిష్యత్తు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తవుటు రామచంద్రం శ్రీదేవి దంపతులు, సత్సంగ్ సభ్యులు, దేవాలయ పూజారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 26 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ గారు తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వ్యక్తిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సుమన్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో నీ రాయికల్ మండలానికి చెందిన బోడి నాగరాజు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే డయల్100కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై నాగరాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మూటపల్లి ప్రాంతంలో ఆయనను గుర్తించిన పోలీసులు, అప్పటికే పురుగుల మందు సేవించిన నాగరాజును గుర్తించి ఆలస్యం చేయకుండా వెంటనే కుటుంబ సభ్యులకు సబ్యులకు సమాచారం అందించి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్100 కు సమాదనం అందించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు. బ్లూ కోల్ట్ కాని స్టేబుల్ సుమన్ వేగంగా స్పందించి గాలింపు చేపట్టి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినంద నీయమని కొనియా డారు. అలాగే, ఆత్మహత్య ఏ సమస్య కూ శాశ్వత పరిష్కారం కాదని, జీవితంలో ఎలాంటి కష్టాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.

ఆరుతడి పంటల సాగుకు సూచనలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని మండల అభివృద్ధి అధికారిణి స్వరూప సూచించారు. ఈ మేరకు కొడిమ్యాల మండలం రామకిష్టాపూర్, చింతలపల్లి గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామసభల్లో అధికారులు మాట్లాడుతూ అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భూగర్భ జలాల సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న జలసిరి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట, బోర్‌వెల్ రీఛార్జ్ వంటి పనులను చేపట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో భూగర్భ జలాల మట్టం పెరిగి భవిష్యత్తులో నీటి సమస్యను అధిగమించవచ్చని వివరించారు. ఈ గ్రామసభల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఆగస్టు 6, 2026న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.ఐసీఐసీఐ కంపెనీలలో ఉన్న ఖాళీల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయి. డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులు. ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో నిర్ణీత తేదీన జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, జగిత్యాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని అధికారులు సూచించారు.

జగిత్యాల కేజీబీవీ లో స్పాట్ అడ్మిషన్లు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త.

జగిత్యాల పట్టణ పరిధిలోని ధరూర్ క్యాంప్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి లో 15 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీ లో 04 సీట్లు, బైపీసీ లో 04 సీట్లు స్పాట్ అడ్మిషన్స్ కొరకు అందుబాటులో ఉన్నాయన్నారు.,అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థినులు తమ సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు (సర్టిఫికెట్లు), జిరాక్స్ ప్రతులతో 4-8-2026 ,5-8-2026 తేదీల్లో సాయంత్రం 5 గంటల లోపు కస్తూరి భాగాంధీ విద్యాలయంలో నేరుగా హాజరై అడ్మిషన్ పొందవచ్చని ప్రిన్సిపల్ సూచించారు.ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగంచే కోవాలని ఆమె కోరారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ ను కలిసిన హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ సీనియర్ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌ను సోమవారం వారి నివాసంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. ఇటీవల రాజేశం గౌడ్‌కు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయ వంతంగా జరిగిన నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని రఘునాథ్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిస్థాయి లో కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ చూపిస్తున్న ప్రజాసేవా నిబద్ధతను అభినందిస్తూ, వారు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు.